


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి : 05 సంచిక : 123 పేజీలు : 8

శనివారం11-10-2025 వెల : 5/-

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## హైడ్రా ఎంట్రీతో అక్రమార్కులు పరార్



2లో

**-రూ. 750 కోట్ల విలువైన భూమి స్వాధీనం**

**-5 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసిన పార్థసారథి అనే వ్యక్తి**

**-స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ వేసిన హైడ్రా**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)హైదరాబాద్‌లో మరోసారి కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకుంది హైడ్రా. బంజారాహిల్స్‌లో షేక్‌పేటలో ఈ 750 కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగించింది. మొన్నటి వరకు అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టిన హైడ్రా

## ముంబై తరహాలో విశాఖ అభివృద్ధి




### ఏపీ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

అమరావతి (ప్రశ్న న్యూస్)ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడి గూగుల్ డాటా సెంటర్ తో సహా రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపింది. విశాఖపట్నంలో రైడెన్ ఇన్ఫోటెక్ మెగా డేటా సెంటర్, అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులు, ఉద్యోగుల డీఏ పెంపు వంటి కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 26 ప్రాజెక్టులకు ఆమోదం ఇచ్చారు. సమావేశం తర్వాత మంత్రి పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు. సమావేశంలో అతి పెద్ద నిర్ణయం విశాఖపట్నంలో

మిగతా 2లో

# రాజకీయ హాట్‌స్పాట్‌గా జూబ్లీహిల్స్

## -ప్రధాన పార్టీల్లో ఎవరి బలం ఎంత.?




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజధాని విశ్వనగరం హైదరాబాద్‌లోని కీలకమైన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక రాజకీయంగా హాట్‌స్పాట్‌గా మారింది. సిట్టింగ్ సీటు నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. తన ఖాతాలో వేసుకోవాలని అధికార కాంగ్రెస్ తహతహలాడుతోంది. రాజాసింగ్ పార్టీని వీడిన నేపథ్యంలో జూబ్లీ హిల్స్‌లో కాషాయ జెండ ఎగరేసి తెలంగాణలో బీజేపీ బలంగా ఉందని నిరూపించాలని కమలనాథులు ఉబలాటపడుతున్నారు. గెలుపు కోసం సర్వం సిద్ధం చేసుకున్నారు. వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతున్నారు. రాబోయే నవంబర్ 11 పోలింగ్‌తో ఈ పోరు ఒకే నియోజకవర్గం వరకే కాక, నగర రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపనుంది.

**సిట్టింగ్ సీటును కాపాడుకునేలా..**

మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన స్థానాన్ని దక్కించుకోవటానికి బీఆర్ఎస్ ఆయన భార్య సునీతను బరిలోకి దింపింది. కుటుంబ వారసత్వం, సానుభూతి ఓట్లు బలంగా ఉన్నప్పటికీ అనుభవలేమి, ప్రతిపక్ష రాజకీయాల్లో ఆడ్వాంటేజ్ సృష్టించుకోవడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. పార్టీ అగ్రనేతల మద్దతుతో ఈ సీటు నిలబెట్టుకోవడం బీఆర్ఎస్‌కు ప్రాణాధారమవుతుంది.

**అధికార బలం.. స్థానిక సమీకరణ..**

ఇక అధికార కాంగ్రెస్ అధికార బలంతోపాటు బీసీ కమ్యూనిటీకి చెందిన స్థానిక నేత నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ఎంపికచేసింది. స్థానిక అనుబంధాలను సద్వినియోగం చేసుకునే వ్యూహం ఎంచుకుంది. ఆయన తండ్రి శ్రీశైలం యాదవ్‌కు ఉన్న పాత రాజకీయ బలం కూడా అదనపు మద్దతు ఇవ్వవచ్చు. అయితే పాత కాంగ్రెస్ వర్గాలు, పీజేఆర్ అభిమానులు ఇప్పుడు ఎటు మళ్లుతారన్నది కీలకం.

**అభ్యర్థి వేటలో బీజేపీ..**

ఇక 2023 ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన దీపక్‌రెడ్డికి మరో ఛాన్స్ ఇవ్వాలా లేక కొత్త అభ్యర్థిని ఎంపిక చేయాలా అనే విషయంలో బీజేపీ ఉంది. ఈ ప్రాంతంలో ఆంధ్రా సెటిలర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం, ఏపీ టీడీపీతో వివాదరహిత సంబంధాలు ఉండటం బీజేపీకి బలాన్నిస్తుందని భావిస్తున్నారు. అయితే సుమారు 1.4 లక్షల మైనారిటీ ఓటర్ల ప్రాధాన్యం, వారి ఓటు విభజన లేదా సమీకరణ బీజేపీ గెలుపు సమీకరణాన్ని ప్రభావితం చేసే అంశం.

**ఫలితంపై ప్రభావం చూపే కీలక అంశాలు**

- మైనారిటీ ఓటు ఎటు ఒక్కటవుతుందో
- సానుభూతి తరహా ఓటు ఎంతవరకు బీఆర్ఎస్‌కు ఉపయోగపడుతుందో
- స్థానిక బీసీ అభ్యర్థి ప్రభావం కాగ్రెస్‌కు ఎంత బలాన్నిస్తుందో
- బీజేపీ టికెట్ ఎంపిక, ఆంధ్రా సెటిలర్ మరియు హిందూ ఓటు బేస్ సమీకరణ

**గత ఎన్నికల ఫలితాలు ఇలా..**

2023 ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ (బీఆర్ఎస్) 80,549 ఓట్లు గెలిచి, కాంగ్రెస్ అభ్యర్థి మోహమ్మద్ అజరుద్దీన్ 64,212 ఓట్లు

మిగతా 2లో



## పాకిస్తాన్ కు షాక్ ఇచ్చిన భారత్

### తాలిబన్లతో కీలక భేటీ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అఫ్గనిస్థాన్‌తో పూర్తి దౌత్య సంబంధాలను భారత్ పునరుద్ధరించింది. కాబూల్‌లో ఉన్న తన 'టెక్నికల్ మిషన్'ను 'పూర్తిస్థాయి రాయబార కార్యాలయం'గా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ శుక్రవారం ఉదయం వెల్లడించారు న్యూఢిల్లీలో తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకీతో భేటీ అనంతరం ఈ ప్రకటన చేశారు. ఆగస్టు 2021లో అప్పటి అష్రఫ్ ఘనీ నాయకత్వంలోని అప్పటి అఫ్గన్ ప్రభుత్వం, తాలిబన్ల మధ్య జరిగిన ఘర్షణల సమయంలో కాబూల్‌లోని రాయబార కార్యాలయ కార్యకలాపాల స్థాయిని తగ్గించి, అక్కడ పలు చిన్న నగరాల్లో ఉన్న భారత

మిగతా 2లో




## వచ్చేస్తోంది.. బుల్లెట్ బండి

గంటకు 320 కి. మీ. వేగంతో ప్రయాణం

2లో



## జైళ్లలోని ఖైదీలకు ఓటు హక్కుపై విచారణ

-కేంద్రానికి, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు

2



2

## లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులు

పోలీసులు ఇచ్చిన పిలుపుతో లొంగిపోయారన్న డీజీపీ

## నారా నారాజ్

-మంత్రుల వైఖరిపట్ల లోకేష్ సీరియస్



2లో

## హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు

-హైటెక్స్‌లో జరిగిన నరేడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన భట్టి

-హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న భట్టి

-ఎలక్ట్రిక్ వాహనాలకు మినహాయింపు కల్పించినట్లు వెల్లడి



2లో

## జూబ్లీహిల్స్ గెలిచి ప్రధానికి గిఫ్ట్ ఇవ్వాలి

-కార్యకర్తలకు పిలుపునిచ్చిన రామ చందర్ రావు



2

# రాజకీయ హాట్‌స్పాట్‌గా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

పొందారు. బీజేపీ దీపక్ రెడ్డి 25,866 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ నియోజకవర్గంలో సుమారు 3.85 లక్షల మంది ఓటర్లు ఉండగా, మైనారిటీల సంఖ్య 1.20 లక్షలకి పైగా ఉంది. ఈ మైనారిటీ ఓటర్లు ఏ పార్టీకి వస్తే ఫలితం ఆ ఆర్టీకే అనుకూలంగా ఉంటుంది.

**వ్యూహాలు, సవాళ్లు**

%-% బీఆర్ఎస్ సునీత ఆధారంగా సానుభూతి ఓట్లు ఆశించగా, అనుభవ లేమితో కూడిన సవాళ్లు ఎదుర్కొంటోంది

%-% కాంగ్రెస్ నవీన్ యాదవ్ స్థానిక ఉద్యమానికి బలం ఇచ్చే ప్రయత్నంలో ఉంది

%-% బీజేపీ అభ్యర్థి ఎంపిక వేగంగా చేయకపోవడం, మైనారిటీ ఓట్ల విభజన సమస్యలు తదితర అంశాలు దృష్టిలో ఉన్నాయి.

# పాకిస్తాన్ కు షాక్ ఇచ్చిన భారత్

కాన్సులేట్లను కేంద్రం మూసివేసింది. అలాగే, భారత దౌత్య సిబ్బందిని ఆర్మీకి చెందిన సీ-17 విమానాల్లో 20221 ఆగస్టు 15, 16 తేదీల్లో హుటాహుటిన స్వదేశానికి తీసుకొచ్చింది. కాగా, ఈ ఏడాది జనవరిలో దుబాయ్‌లో భారత్, తాలిబన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. అఫ్గన్లు తాలిబన్లు తిరిగి హస్తగతం చేసుకున్న 10 నెలల తర్వాత కాబూల్‌లో దౌత్య కార్యకలాపాలను భారత్ పునరుద్దరించింది. అప్పటి నుంచి కేవలం టెక్నికల్ బృందంతో రాయబార కార్యాలయం నడిపిస్తోంది. తాలిబాన్ ప్రభుత్వం ఆ సమయంలో భారత అధికారులు కాబూల్‌కు వస్తే వారికి తగిన భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన తర్వాతే ఢిల్లీ ఈ నిర్ణయం తీసుకుంది.

అయితే, ఇటీవల కొన్నాళ్లుగా అఫ్గన్‌లోని తాలిబన్ ప్రభుత్వం, న్యూఢిల్లీ మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయి. ఇదే అంశాన్ని అఫ్గన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ తన ప్రకటనలో హైలైట్ చేశారు. భారత్‌పై ఉగ్రదాడులకు తమ భూభాగాన్ని ఉపయోగించుకోడానికి తాలిబన్లు ఏమాత్రం అనుమతించబోరని ఆయన ఉద్ఘాటించారు. ముత్తఖీ చేసిన ఈ వ్యాఖ్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది ఎందుకంటే అఫ్గన్ మద్దతున్న ఉగ్రవాదులు తమ భూభాగంపై దాడి చేస్తున్నారని ఆరోపిస్తూ సరిహద్దుల్లో పాకిస్థాన్ సైనిక చర్యలకు పాల్పడుతోంది. ఈ ఏడాది జనవరిలో షాక్ జరిపిన దాడిలో చిన్నారులు, మహిళలు సహా 45 మంది ప్రాణాలు కోల్పోయారు. పాకిస్థాన్ మద్దతులో భారత్‌పై దాడిచేసే ఉగ్రవాద సమూహాలు, ఉగ్రవాదులకు ఉగ్రవాదాన్ని సహించదని ముత్తఖీ స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం నేపథ్యంలో ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడం కూడా గొప్ప పరిణామం. జైశంకర్‌తో భేటీ అనంతరం కూడా భారత్‌పై ప్రశంసలు కురిపించారు. ఆగస్టు 31న సంభవించిన భూకంపం తర్వాత భారత్ తమకు అందజేసిన తక్షణ సాయం అందించిన విధానాన్ని ముత్తఖీ గుర్తుచేసుకున్నారు. ఈ భూకంపంలో 2 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోగా వేలాది మంది గాయపడ్డారు. ఈ భూకంపంలో 5 వేలకుపైగా నివాసాలు ధ్వంసమయ్యాయి.

# వచ్చేస్తోంది.. బుల్లెట్ బండి

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) బుల్లెట్ ట్రైన్ భారతీయుల ఏళ్లనాటి కల. ఎప్పటినుంచో ఈ అత్యాధునిక రైలు కోసం యావత్ భారతావని ఎదురుచూస్తోంది. తాజాగా బుల్లెట్ ట్రైన్ సేవలపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. బుల్లెట్ ట్రైన్ సేవలు భారత్ లో 2027 ఆగస్టు నాటికి ప్రారంభం కానున్నాయని స్పష్టం చేశారు. భారత్ లో బుల్లెట్ ట్రైన్ సేవల కోసం జపాన్ తో మన దేశం ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కింద ముంబై- అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్ ను నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టులో భాగంగా గంటకు 320 కి. మీ వేగంతో బుల్లెట్ ట్రైన్ ప్రయాణించనుంది. ఈ రైలు ముంబై- అహ్మదాబాద్ మధ్య 508 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ పురోగతిపై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ఈ రైలు సర్వీసులు 2027 ఆగస్టు నాటికి ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు.

ఇటీవల రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, జపాన్ కు చెందిన ల్యాండ్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మంత్రి హిరోమసా నకానో కలిసి బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ లో భాగంగా సూరత్, ముంబైలోని సైట్లను పరిశీలించారు. మెహసానాలోని గణపత్ యూనివర్సిటీ లో జరిగిన సమావేశంలో అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. " బుల్లెట్ రైలు సేవలు దేశంలో ఎలా స్పీడుగా ముందుకు సాగుతున్నాయో మీకు తెలిసిందే. గుజరాత్ లో వేగంగా పనులు జరుగుతున్నాయి. వైర్ డక్ట్స్ పూర్తయ్యాయి. గిర్డర్స్ ను అమర్చాం. ట్రాక్స్, ఎలక్ట్రిక్ వైరింగ్ పనులు జరుగుతున్నాయి. ఇటీవల జపాన్ మంత్రి నకానో గుజరాత్ లో పర్యటించి బుల్లెట్ ట్రైన్ పనులను సమీక్షించారు. 2027 ఆగస్టు నాటికి తొలి బుల్లెట్ రైలును పరుగులు పెట్టించాలని టార్గెట్ పెట్టుకున్నాం" అని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

ముంబై- అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్ ఒప్పందం భారత్- జపాన్ మధ్య జరిగిన విషయం తెలిసిందే. 508 కి. మీ. దూరంలో 12 స్టేషన్లు ఉన్నాయి. అవి ముంబై(బంద్రా కుర్లా కాంప్లెక్స్), థానే, విరార్, బయోసార్, వాపి, బిలిమోర, సూరత్, భరుచ్, వడోదరా, ఆనంద్/ నడియాద్, అహ్మదాబాద్, సబర్మతి ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ శంకుస్థాపన 2017 అహ్మదాబాద్ లోని సబర్మతి స్టేషన్ లో ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా జరిగింది. ఈ ప్రాజెక్ట్ వ్యయం రూ. 1.1 లక్షల కోట్లుగా ఉంది. ఇప్పటికే దాదాపు 323 కిలోమీటర్ల మేర పనులు పూర్తయినట్లు సమాచారం. 17 నదీ బ్రిడ్జ్ లను నిర్మించినట్లు తెలుస్తోంది. బుల్లెట్ ట్రైన్ రాకతో భారతీయులకు ప్రయాణ సమయం మరింత ఆదా కానుంది.

# జైళ్లలోని ఖైదీలకు ఓటు హక్కుపై విచారణ

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)

దేశవ్యాప్తంగా జైళ్లలో ఉన్న విచారణ ఖైదీలు, శిక్ష ఖరారు కాని సుమారు 4.5 లక్షల మందికి ఓటు హక్కును నిరాకరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘానికి (ఈసీఐ) శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ద్వారా దాఖలైన ఈ పిటిషన్‌లో, ప్రజాప్రాతినిధ్య చట్టం (ఆర్పీఏ), 1951లోని సెక్షన్ 62(5) కింద ఖైదీలపై విధిస్తున్న నిషేధం రాజ్యాంగ హామీలకు, అంతర్జాతీయ ఒప్పందాలకు విరుద్ధంగా ఉందని వాదించారు. ఓటర్ల జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం ప్రకారం ఓటు హక్కు ఉంటుందని, కేవలం నివాసం లేకపోవడం, మతిస్థిమితం కోల్పోవడం లేదా ఎన్నికల సంబంధిత నేరాలకు పాల్పడటం వంటి కారణాలతో మాత్రమే ఆ హక్కును నిరాకరించాలని పిటిషనర్లు పేర్కొన్నారు. వాస్తవానికి శాసనసభ్యులకు వర్తించాల్సిన ఈ నిబంధనను, జైల్లో ఉన్న సాధారణ ఓటర్లందరికీ వర్తింపజేయడం చట్టవిరుద్ధమని వాదించారు.

ఈ నిషేధం వల్ల న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం తగ్గుతుందని, ఇది ఏకపక్షంగా ఉందని పిటిషన్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. "భారత్‌లోని జైళ్లలో 75 శాతానికి పైగా విచారణ ఖైదీలే ఉన్నారు. వారిలో 80 నుంచి 90 శాతం మంది చివరికి నిర్దోషులుగా విడుదలవుతున్నారు. అయినా దశాబ్దాల పాటు వారు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు" అని తెలిపారు. "జైల్లో ఉంటూ ఎన్నికల్లో పోటీ చేయడానికి అనుమతిస్తున్నప్పుడు, నేరం ఇంకా రుజువుకాని సాధారణ పౌరులకు ఓటు వేసే హక్కును ఎలా నిరాకరిస్తారు?" అని పిటిషనర్లు ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 1,350 జైళ్లలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదా పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఖైదీల ఓటు హక్కును సులభంగా కల్పించవచ్చని సూచించారు. అనేక దేశాల్లో ఇలాంటి సంపూర్ణ నిషేధం లేదని, పాకిస్థాన్‌లో సైతం విచారణ ఖైదీలకు ఓటు హక్కు ఉందని పిటిషన్‌లో ఉదహరించారు.

# ముంబై తరహాలో విశాఖ అభివృద్ధి

రైడెన్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ చేత ఏర్పాటు చేసే హైపర్‌స్కేల్ డేటా సెంటర్‌కు ఆమోదం. ఈ ప్రాజెక్టుకు రూ.87,520 కోట్ల పెట్టుబడి పెడతారు. ఇది భారతదేశంలో అతిపెద్ద ఎఫ్‌డీఐలలో ఒకటిగా నిలుస్తుంది. ఈ డేటా సెంటర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా మారుతుంది. దీని ద్వారా 67,218 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. "వైజాగ్‌ను 'ఏఐ సిటీ'గా తయారు చేయడమే లక్ష్యం" అని ప్రభుత్వం చెబుతోంది. మరో 26 ప్రాజెక్టులకు మొత్తం రూ.27,304 కోట్ల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చారు. ఇవి ఐటీ, మాన్యుఫాక్చరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో ఉంటాయి.

రాజధాని అమరావతి అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కృష్ణా నది ఒడ్డున ఏర్పాటు చేసే అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్‌లో గవర్నర్ రాజ్‌భవన్ నిర్మాణానికి రూ.212 కోట్లు కేటాయించారు. అలాగే, క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఆర్‌డీఏ)కు మరో రూ.14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం. ఇందులో 25% (సుమారు రూ.3,706 కోట్లు) మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌లలో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థల నిర్మాణానికి ఉపయోగిస్తారు. ఈ ప్రాజెక్టులు 1.5 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం చేకూర్చుతాయి. క్యాపిటల్ ఏరియాలో నాలుగు కొత్త కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం ఇచ్చారు. ఇవి గ్రీన్-సర్టిఫైడ్ భవనాలుగా ఉంటాయి. అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్‌కు సీఆర్‌డీఏనే ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా నియమించారు. ఇది రాజధానిని టెక్నాలజీ హబ్‌గా మార్చడంలో ముఖ్యమైనది.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ)ను 4% పెంచేందుకు చర్చించారు. దీపావళి ముందు ఈ ప్రయోజనం అందించాలని నిర్ణయించారు. 'హ్యాపీ నెస్ట్' , 'ఏపీ ఎన్ఆర్టీ' ప్రాజెక్టులకు బిల్డింగ్ పర్మిషన్ ఫీజులను మాఫీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులకు ఆమోదం. ఇందులో ఐటీ, ఎడ్యుకేషన్ రంగాలకు ప్రాధాన్యత. హోటల్స్, పర్యాటక రంగంలో పలు ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. ఆర్టీసీ బస్సులన్నింటినీ వచ్చే మూడేళ్లలో ఎలక్ట్రిక్ గా మార్చాలని వచ్చిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదం తెలిపింది.

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు మార్గం సుగమం అయింది. నోటిఫికేషన్ విడుదలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ క్రమంలో షెడ్యూల్ ప్రకారం నేడు యథావిధిగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. నేడు నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. నేడు ఉదయం 10.30 గంటల నుంచి నామినేషన్‌లు స్వీకరించనున్నారు. తెలంగాణ ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం

# హైడ్రా ఎంట్రీతో అక్రమార్కులు పరార్

ఇప్పుడు కబ్జాకు గురైన భూములపై ఫోకస్ చేసింది. ఓవైపు చెరువుల పునరుద్ధరణ, మరోవైపు కబ్జాభూముల స్వాధీనంతో ప్రజలన ప్రశంసలు అందుకుంటోంది. బంజారాహిల్స్‌లో కబ్జాకు గురైన స్థలంలో ఉన్న ఆక్రమణలను హైడ్రా తొలగించింది. అక్రమార్కుల చెరలో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. దాదాపు రూ.750 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. షేక్‌పేట మండలం బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించి షెడ్‌లు వేసుకున్నారు. వాటిని తలగించింది హైడ్రా. ఇప్పుడు స్వాధీనం చేసుకున్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో జలమండలికి 1.20 ఎకరాలను గతంలోనే ప్రభుత్వం కేటాయించింది. 1.20 ఎకరాలతోపాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెళ్లాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతోపాటు వేటకుక్కలను కాపలాగా పెట్టారు. కోర్టులో వివాదం ఉంటుండగా మొత్తం 5 ఎకరాల భూమిని తన ఆధీనంలోకి తీసుకొని అందులో షెడ్డులు నిర్మించుకొని పహారా పెట్టారు. ప్రభుత్వ భూమిలోనే అడ్డా వేసుకొని మద్యం సేవించి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్టు హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. అనేక నివాస ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు వాటర్ రిజర్వాయర్ నిర్మించాలని జలమండలి ప్రయత్నాలను కూడా పార్థసారథి అడ్డుకున్నారు. ఇన్ని విధాలుగా ఇబ్బంది పెడుతున్న పార్థసారథి, కబ్జాకు గురైన భూమి గురించి హైడ్రాకు ఫిర్యాదు చేసిన జలమండలి, రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా కబ్జాదారులను పరుగులు పెట్టించింది. అక్కడ ఆక్రమణలు తొలగించి భూమిని అధికారులకు అప్పగించింది. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమి కొట్టేసే ప్రయత్నం చేసిన పార్థసారథిపై కేసులు పెట్టింది. పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో 4 క్రిమినల్‌ను రెవెన్యూ, జలమండలితో పెట్టించింది. వాస్తవానికి 403 సర్వే నంబర్లో ప్రభుత్వ భూమి ఉంటే 403/52 బై నంబర్ వేసి పార్థసారథి ఆక్రమణలకు పాల్పడినట్టు నిర్ధారించింది హైడ్రా. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్టు నిర్ధారించుకుంది. షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య ఆక్రమణల తొలగించింది. పార్థసారథి వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్డులను తొక్కిపెట్టి పూడ్చేసింది. 5 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది.

# లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట ముగ్గురు కీలక మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టులతో వచ్చిన సైద్ధాంతిక విభేదాల కారణంగా, పోలీసులు ఇచ్చిన పిలుపు మేరకు వారు లొంగిపోయినట్లు డీజీపీ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోని మావోయిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నట్లు తెలిపారు. ఈ ముగ్గురూ మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులని తెలిపారు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై, ఆ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లినట్లు చెప్పారు. పీడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారని, 35 ఏళ్లలో వివిధ హోదాల్లో పనిచేశారని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు జనజీవన స్రవంతిలో కలవాలనుకున్నట్లు డీజీపీ చెప్పారు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన వెంకట్రాజు 11 ఏళ్ళ వయస్సులో విప్లవ గీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు ఉద్యమంలో చేరాడని డీజీపీ వెల్లడించారు. 1993లో నర్సంపేట దళంలో చేరి, వివిధ హోదాల్లో పని చేసినట్లు చెప్పారు. ఇప్పుడు తన భార్య గంగతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసేందుకు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు చెప్పారు. ఇటీవలి కాలంలో 403 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు.

## నారా నారాజ్
## మంత్రుల వైఖరిపట్ల లోకేష్ సీరియస్

అమరావతి (ప్రశ్న న్యూస్)మంత్రి వర్గ సమావేశం ముగిసిన తర్వాత టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులకు క్లాస్ పీకినట్లు తెలుస్తుంది. మంత్రులు పట్టీపట్టనట్లు వ్యవహారంచడం పట్ల లోకేశ్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ సమావేశం అయిన వెంటనే హడావిడిగా నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్లారు. అయితే లోకేశ్ మాత్రం టీడీపీకి చెందిన మంత్రుల ఉదాసీన వైఖరిపట్ల సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ములకలచెరువు కల్తీ మద్యం కేసులో ప్రభుత్వం నిందితులందరినీ అరెస్ట్ చేసినప్పటికీ ప్రతిపక్ష వైసీపీ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రులు తగిన రీతిలో ఖండించలేకపోయారని లోకశ్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

**కల్తీ మద్యం విషయంలో..**

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అంతటా కల్తీ మద్యం సరఫరా అయినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నప్పటికీ మంత్రులు సరైన రీతిలో స్పందించలేదని ఆయన అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఎవరి శాఖకు సంబంధించిన వ్యవహారాన్ని వారు ఖండిస్తారనుకోవడం పొరపాటని, మంత్రులు తమ జిల్లాలకు వెళ్లి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జరుగుతున్న దుష్ప్రచారాన్ని వెల్లడించి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. జిల్లాలకు వెళ్లినా తమకు సంబంధం లేదని వ్యవహరించడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశముందని కూడా మంత్రులను లోకేశ్ హెచ్చరించినట్లు తెలిసింది. ప్రతిదీ స్క్రిప్ట్ ప్రకారం వెళ్లాలంటే ఎలా? కొందరు మంత్రులను నిలదీసినట్లు సమాచారం.

**అన్ని రకాల చర్యలు తీసుకున్నా..**

కల్తీ మద్యం కేసులో ఉన్నది తెలుగుదేశం పార్టీ వాళ్లని తెలిసి వెంటనే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామని, అదే సమయంలో తమ హయాంలోనే ఈ కల్తీ మద్యం బయట పడిన విషయాన్ని సమర్థవంతంగా ప్రజలకు తెలియజెప్పడంలో మంత్రులు ఫెయిల్యూర్ స్పష్టంగా కనిపిస్తుందని నారా లోకేశ్ అన్నట్లు తెలిసింది. తమకు ఎందుకులే అని పట్టీపట్టనట్లు ఉంటే ప్రభుత్వానికే కాకుండా, పార్టీకి కూడా చెడ్డపేరు వస్తుందని, ప్రతిపక్ష వైసీపీ దానిని అడ్వాంటేజీగా తీసుకుని జనంలోకి బాగా తీసుకెళ్లగలిగిందని కూడా లోకేశ్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. చంద్రబాబు ఎన్ని సార్లు హెచ్చరించినా ఇంకా మార్పులు లేకపోతే ఎలా అని కొందరిని నేరుగానే ప్రశ్నించారని చెబుతున్నారు. మొత్తం మీద నారా లోకేశ్ మంత్రుల వ్యవహారశైలిపై నారాజ్ అయినట్లు చెబుతున్నారు. మరొకవైపు చిత్తూరు జిల్లాటీడీపీ నేతలు కూడా స్పందించపోవడంపై నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం.

## హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ ఎదుగుదలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వనరులు, పెట్టుబడి అవకాశాలపై విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత నరెడ్కో పై ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోను మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. గత రెండేళ్లలో దాదాపు రూ. 20 వేల కోట్లకు పైగా నిధులను హైదరాబాద్ అభివృద్ధికి వినియోగించినట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో నగరం అన్ని దిక్కులా అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలు అమలు చేయనున్నట్లు వివరించారు. హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చేందుకు మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. రాష్ట్రంలోని అన్ని ముఖ్య ప్రాంతాలను కలుపుతూ నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్డు నగరంలో గ్రామీణ అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. మెట్రో వ్యవస్థ హైదరాబాద్ చుట్టూ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో నగరవాసులకు ట్రాఫిక్ నుంచి ఉపశమనం లభించనుంది. వీటితో పాటు మురుగు నీటి శుద్ధి కోసం రూ. 4 వేల కోట్లతో అత్యాధునిక మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) నిర్మించబోతున్నారు.

హైడ్రా వంటి సంస్థల ద్వారా ప్రభుత్వ స్థలాలు, చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. కొంతమందిలో ఈ కఠిన చర్యలు భయం కలిగించినా, ప్రజా ఆస్తులు రక్షించబడుతున్నాయన్న మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రాయదుర్గంలో ఇటీవల ఎకరా భూమి రూ. 177 కోట్ల ధర పలకడం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఎంత వేగంగా దూసుకుపోతుందో నిరూపిస్తుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. నరెడ్కో ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి కేవలం విల్లాలు, హై-రైజ్ భవనాల నిర్మాణం వరకే పరిమితం కాకుండా మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో గృహాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లను తమ ప్రభుత్వం గౌరవిస్తుందని పేర్కొంటూ వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. చివరగా రియల్ ఎస్టేట్ సంస్థలు తమ సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం వంటి సామాజిక రంగాలపై అధికంగా ఖర్చు చేయాలని ఆయన ఆదేశించారు. విద్యారంగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 100 ప్రభుత్వ పాఠశాలలు నిర్మించడంతో పాటు.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

## జూబ్లీహిల్స్ గెలిచి ప్రధానికి గిఫ్ట్ ఇవాల్వలి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ ను ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఈ బై పోల్ పై అందరి ఫోకస్ పడింది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతను ప్రకటించింది. అధికార కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను బరిలోకి దించింది. బీసీ సామాజిక వర్గానికే టికెట్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మొదటినుంచి చెబుతూ వచ్చింది. అందుకు అనుగుణంగానే నవీన్ యాదవ్ ను బరిలోకి దింపింది. ఇక తాజాగా జూబ్లీహిల్స్ బై పోల్ పై బీజేపీ నేతలు సమావేశం నిర్వహించారు. ఈ మేరకు మూడు పేర్లను ఖరారు చేసి పార్టీ సెంట్రల్ కు పంపించనున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ మీటింగ్ లో కిషన్ రెడ్డి, రామ చందర్ రావు, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ సీటు గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్ గా ఇవ్వాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ప్రజలు బీజేపీను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు భాగ్యనగరాన్ని విశ్వనగరంగా మారుస్తామని విషాద నగరంగా మార్చారని దుయ్యబట్టారు. హైదరాబాద్ మహా నగరాన్ని ఎవరూ అభివృద్ధి చేయలేదని.. వానపడితే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్ నగరాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నిర్లక్ష్యం చేశాయని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కూడా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. జూబ్లీహిల్స్ లో ఓటు హక్కును అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్, కాంగ్రెస్ కు లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని బీసీలతో రాజకీయాలు చేసిందని విమర్శించారు. మోదీ కుల గణనతో బీసీలకు న్యాయం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు స్పష్టం చేశారు. 2,3 రోజుల్లో తమ అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపారు.

## ఢిల్లీలో ఆఫ్ఘన్ మంత్రి ప్రెస్ మీట్ లో మహిళా

## జర్నలిస్టులపై నిషేధం... తీవ్ర విమర్శలు

**-మీడియా సమావేశానికి మహిళా జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరణ**

**-కేవలం ఎంపిక చేసిన 15-16 మంది**

**జర్నలిస్టులకే అనధికారిక ఆహ్వానం**

**-సోషల్ మీడియాలో వెల్లువెత్తిన తీవ్ర విమర్శలు, వ్యతిరేకత**

**పారదర్శకతను దెబ్బతీసే చర్య అంటూ జర్నలిస్టుల ఆగ్రహం**

భారత పర్యటనలో ఉన్న ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశం తీవ్ర వివాదాస్పదంగా మారింది. శుక్రవారం ఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి మహిళా జర్నలిస్టులను అనుమతించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చర్యపై సోషల్ మీడియాలోనూ పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవుతోంది. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు ముత్తాఖీ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే దీనికి విస్తృతస్థాయిలో మీడియా ప్రతినిధులను ఆహ్వానించలేదు. కేవలం 15-16 మంది జర్నలిస్టులను మాత్రమే ఎంపిక చేసి పిలిచారు. ముంబైలోని ఆఫ్ఘన్ కాన్సులేట్‌కు నేతృత్వం వహిస్తున్న తాలిబన్ అధికారి ఇక్రముద్దీన్ కామిల్ స్వయంగా కొందరు జర్నలిస్టులకు ఫోన్లు చేసి ఈ సమావేశానికి అనధికారికంగా ఆహ్వానించినట్లు సమాచారం. అయితే, ఈ జాబితాలో ఒక్క మహిళా జర్నలిస్టుకు కూడా చోటు కల్పించలేదు. ఈ పర్యటనలో భాగంగా గురువారం ముత్తాఖీ భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో చర్చలు జరిపారు. ఆఫ్ఘనిస్థాన్ అభివృద్ధి, ద్వైపాక్షిక వాణిజ్యం, ప్రజా సంబంధాలు వంటి అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా కాబూల్‌లోని భారత టెక్నికల్ మిషన్‌ను పూర్తిస్థాయి రాయబార కార్యాలయంగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
శనివారం 11 అక్టోబర్2025

## 420 హామీల తరహాలో 42 శాతం రిజర్వేషన్లపై డ్రామా..!!

**- ఎన్నికలు నిర్వహించే సత్తా ఉంటే డ్రామాలెందుకు రేవంత్.**

**- బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు..**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ములేకనే 42 శాతం రిజర్వేషన్లు అంటూ బడుగు బలహీన వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ, మాయ మాటలు చెప్పి గతంలో 420 హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం. మరలా అదే కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి బీసీ లను మోసం చేస్తూ స్థానిక సంస్థ ఎన్నికల్లో లబ్ధి పొందాలనే కుట్రలు పటాపంచలయ్యాయి. ఈ నోటిఫికేషన్ వల్ల ఇప్పటికే గ్రామాలలో ఆశావాహులు ఖర్చులపాలయ్యారని వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. 420 హామీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో కొట్లాడాలి. అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఢిల్లీ వేదికగా జరగాల్సిన పోరాటాన్ని సీఎం రేవంత్ రెడ్డి గల్లీలో చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను అన్ని వర్గాల ప్రజలు గమనిస్తున్నారని, వారి చేతుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు అన్నారు.


## బంద్ ప్రకటించిన తీన్మార్ మల్లన్న..!!

**- జూలూరుపాడులో కనిపించని బీసీ బంద్ ప్రభావం..**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) బీసీలకు 42 శాతంరిజర్వేషన్ ఇస్తానని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి మరియు నాయకులు వెంటనే రాజీనామా చేయాలని. తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న. బలహీనమైన జీవో ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి అంటే మరో ఉద్యమ పోరాటం తప్పదని. పార్టీలకు అతీతంగా బీసీ తల్లిపాలు తాగిన ప్రతి ఒక్క బీసీ బిడ్డ నిరసన తెలపాలి కోరిన తీన్మార్ మల్లన్న. తెలంగాణ రాష్ట్ర ఎస్టీ ఎస్సి బిసి మైనారిటీ విద్యావంతులు మేధావులు రాజకీయ నాయకులు సామాన్యులు నిరసన తెలపాలి అంటూ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు కానీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిధిలోని జూలూరుపాడు మండలంలో బీసీల బంద్ ప్రభావం కనిపించలేదు.దింతో రోజు మాదిరిగానే షారుపులు, విద్యాసంస్థలు, వ్యాపార సముదాయలు బంద్ కాకపోవడంతో మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఎలాంటి బంద్ ప్రభావం చూపలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### కంకణాల శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మనోహర్ రెడ్డి



వేములవాడ (ప్రశ్న న్యూస్)వేములవాడ పట్టణంలో ఇటీవల మృతి చెందిన కంకణాల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అన్ని విధాల సహాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఐలవేణి రాజేందర్, గుడిసె దేవరాజు,క్రాంతి, విజయ్,రవి,తదితరులు పాల్గొన్నారు.

## 12న గూడూరు కి బిజెఎంఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జటావ్ రాక

**- కార్మిక,కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయండి**

**- బిజెఎంఎస్ ఏపీ ప్రెసిడెంట్ నాలి మధుసూదన్ యాదవ్ పిలుపు**



గూడూరు (ప్రశ్న న్యూస్)ఈనెల 12వ తేదీన ఆదివారం నాడు బిజెఎంఎస్ జాతీయ అధ్యక్షులు శాంత్ ప్రకాష్ జటావ్ గూడూరు కి విచ్చేయుచున్నారని బిజెఎంఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నాలి మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వీరితోపాటు బిజెఎంఎస్ ముఖ్యమైన నేషనల్ లీడర్స్ పాల్గొంటారని, గూడూరు రెండవ పట్టణంలోని బ్రాహ్మణ సంఘ ఫంక్షన్ హాల్ నందు ఎంతో ప్రతిష్టాత్మకంగా కార్మికకర్షిక లోకాన్ని ఉద్దేశించి సభ నిర్వహించడం జరుగుతుందని, కావున గూడూరు పట్టణ నియోజకవర్గం తో పాటుగా చుట్టుప్రక్కల గ్రామాల నుంచి కూడా కార్మికకర్షకులు పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఫైటింగ్ నేచర్ నాది, హుజూరాబాద్‌లో నేనే లీడర్

**-మరోసారి ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు**



హుజూరాబాద్ (ప్రశ్న న్యూస్)హుజూరాబాద్ నియోజకవర్గానికి తానే లీడర్నని ఈటల రాజేందర్ ప్రకటించుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన బీ ఫారమ్‌లను తానే ఇస్తానని ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈటల రాజేందర్ అనుచరులకు కాకుండా ఇతరులకు పోటీ చేసే చాన్స్ వస్తోందని ప్రచారం జరుగుతున్న సమయంలో ఈ వ్యాఖ్యలు చేశారు. హుజురాబాద్‌లో 25 సంవత్సరాలుగా తాను లీడర్‌గా ఉన్నానని, బీజేపీ పార్టీకి సంబంధించిన బీ ఫారమ్‌లు తానే కేటాయిస్తానని ఈటల స్పష్టం చేశారు. “ఇక్కడి రాజకీయాల్లో నా పట్ల ప్రజలు, కార్యకర్తలు పూర్తి విశ్వాసం ఉంది. ఎవరైనా ఇబ్బంది పెడితే, నేనే ఫారమ్‌లు ఇస్తా” అని ప్రకటించారు.

హుజురాబాద్ పట్టణంలో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఈటల్ రాజేందర్, స్థానిక ఎన్నికలు ఆలస్యమవుతున్నాయని బీసీలకు న్యాయం జరగాలని, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే క్షమాపణ చెప్పి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. “కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ విషయంలో గందరగోళం సృష్టించింది. ముఖ్యమంత్రి ప్రజలను వంచించి, మోసం చేశారు” అని మండిపడ్డారు. బీజేపీ మొదటి నుంచి బీసీ రిజర్వేషన్‌లకు మద్దతు ఇచ్చినప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి “నిజాయితీ, చిత్తశుద్ధి లేవు” అని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను “అబద్ధాల పునాది, గోల్‌మాల్”గా అభివర్ణించిన ఈటల, హైదరాబాద్‌లో పేదల గుడిసెలు కూల్చివేసి, ప్రజల బతుకులు నాశనం చేసిందని ఆరోపించారు. “ప్రజలు కాంగ్రెస్‌ను ‘థు’ అని అంటున్నారు. గతంలో కేసీఆర్ వేధిస్తున్నాడని చతికిల పడిన పార్టీని గెలిపించి, ఇప్పుడు ప్రజలు, ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారు” అని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించి, “ఆరు గ్యారంటీలు, హామీల గురించి మాట్లాడట్లేదు. గతంలో ఉన్నవే ఇవ్వమని ప్రజలు అడుగుతున్నారని గుర్తు చేశారు.ఈటల రాజేందర్ అంటే నిఖార్సైన ఉద్యమ బిడ్డ. ఎక్కడ అన్యాయమున్నా కొట్లాడే బిడ్డ. ఇది నేను బోందలోకి పోయినప్పుడే పోతది” అని ఎమోషనల్ గా ప్రకటించారు. తెలంగాణ చరిత్రలో తన పోరాటానికి 5 పేజీలు కేటాయించాలని, ఎక్కడ ఎవరు సమ్మెలు చేసినా ధర్మ యుద్ధం చేసినవాడిని అని ప్రకటించారు. “మీకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇస్తున్నాము. ఎవరికీ భయపడే వాళ్ళం కాదు. ఎప్పటికైనా ప్రజలకు తోడుగా అండగా ఉండేవాళ్ళం మేము” అని అనుచరులకు భరోసా ఇచ్చారు. పదవుల కోసం పెదవులు మూసేవారు కాదని, తన క్యారెక్టర్, కమిట్‌మెంట్, ఫైటింగ్ నేచర్‌తో పక్కా ప్రజల పక్షాన్ని ఉంటానని స్పష్టం చేశారు. ఎక్కడ ఎవరు సమ్మెలు చేసినా, ధర్మ యుద్ధం చేసిన, సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసేది మేము. మీకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇస్తున్నాము. ఎవరికి భయపడే వాళ్ళం కాదని ప్రకటించారు.

# మేడ్చల్ తుమ్మ చెరువు రూపే మారింది

**చెరువులో చెత్త పారుదలపై తక్షణనిషేధం**

**చెత్త వేసేవారిపై సీసీ కెమెరా నిఘా పెట్టాలి**

**చెత్త వేసేవారిపై జరిమానా విధించాలి**

మేడ్చల్ (ప్రశ్న న్యూస్)మేడ్చల్ పట్టణ పరిధిలో ఉన్న తుమ్మచెరువు ప్రస్తుతం భయంకర స్థితికి చేరుకుంది. ఒకప్పుడు అవసరాలకు ఉపయోగపడిన ఈ చెరువు ఇప్పుడు డ్రైనేజీ కాలువలతో, చెత్తతో, మురికి నీళ్లతో నిండిపోయి నిలిచిన నీటి నిల్వగా మారింది. చెరువులోకి చుట్టుపక్కల ఇళ్ల నుండి, అపార్ట్మెంట్ల నుండి వచ్చే మురుగు నీళ్లు నేరుగా చేరుతుండటంతో చెరువు స్వరూపమే మారిపోయింది.

**చెరువు నీళ్లు నిలిరంగులో మారుతున్నాయి..**

ఇటీవలి కాలంలో తుమ్మచెరువు నీళ్లు పచ్చని నిలిరంగులోకి మారిపోయాయి. దీనికి ప్రధాన కారణం కాలుష్యం. గృహ వినియోగ నీటిలోని సబ్బులు, కెమికల్స్, ప్లాస్టిక్ వ్యర్థాలు చెరువులో కలవడం వల్ల నీటి రంగు, వాసన పూర్తిగా మారిపోయింది. చెరువు పక్కన వెళ్ళేవారికి

**దుర్వాసన భరించలేనంతగా ఉంది.**

ఈ కలుషిత నీరు భూమిలోకి జిర్ణమై బుగర్భజాలాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది తాగునీటిలో విశాపదార్థాలు పెరగడానికి దారితిస్తుంది. ఇప్పటికే చెరువు చుట్టుపక్కల వారికీ విషజ్వరాలు, చర్మ వ్యాధులు. అలెర్జీ

**చుట్టుపక్కల ఇళ్ల డ్రైనేజీ, అప్పార్ట్మెంట్ల మురుగు ప్రధాన కారణం..**

తుమ్మచెరువు చుట్టుపక్కల ఉన్న కాలనీలు, అప్పార్ట్మెంట్లు సొంత డ్రైనేజీ లైన్ లేకపోవడంతో, మురుగు నీటిని చెరువులోకి వదిలేస్తున్నారు. పలు ప్రాంతాల్లో ఎవరూ శుభ్రత చర్యలు తీసుకోకపోవడం వల్ల చెరువు చెత్తపంపుగా మారిపోయింది.

**దోమలు, ఈగలు విజృంభణ %-% జ్వరాల బారిన పడుతున్నారు..**

నిలిచిన నీరు, చెత్త వల్ల తుమ్మచెరువు చుట్టుపక్కల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగిపోయాయి. వీటి కారణంగా డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువును శుభ్రం చేయకపోతే





పిల్లల ప్రాణాలకు ప్రమాదం ఉంది అని స్థానికులు చెబుతున్నారు.

**ప్రజల వినతి..**

చుట్టుపక్కల కాలిని వాసులు మేడ్చల్ మున్సిపల్ అధికారులను పలుమార్లు కోరేదేందంటే చెరువు వద్ద చెత్త తొలగింపు, డ్రైనేజీ లైన్ వేరు చేయడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అధికారుల స్పందన అవసరం..

తుమ్మచెరువును తిరిగి పునరుద్ధరించాలంటే మున్సిపల్ శాఖ తక్షణమే కదలాలి. డ్రైనేజీ నీళ్లు చెరువులో కలవకుండా ప్రత్యేక సేకరణ లైన్లు వేయడం, చెరువు చుట్టూ రెగ్యులర్గా శుభ్రపరిచే చర్యలు తీసుకోవడం అవసరం.

తుమ్మచెరువు ఒకప్పుడు మేడ్చల్ గర్వకారణంగా ఉండేది. కానీ ఇప్పుడు అది ప్రజారోగ్యానికి ముప్పుగా మారింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలంటే అధికారులు తక్షణమే చర్యలుతీసుకోవాలి.

తుమ్మచెరువు రక్షణలో ప్రజలే కీలకం మున్సిపల్మే కాదు, మనందరి బాధ్యత

తుమ్మచెరువు కాలుష్యంతో నిండిపోవడం స్థానికులకు ఆందోళన కలిగిస్తోంది. చెరువు నాశనానికి కారణంగా మున్సిపల్ అధికారులు మాత్రమే కాకుండా ప్రజల నిర్లక్ష్యమూ పెద్ద పాత్ర పోషిస్తోందని నిపుణులు అంటున్నారు.

**చెరువు స్థితి దిగజారిన తీరు..**

ఒకప్పుడు ప్రకృతి సౌందర్యానికి ప్రతీకగా నిలిచిన తుమ్మచెరువు, ఇప్పుడు మురికినీటి నిల్వగా మారిపోయింది. చుట్టుపక్కల ఇళ్లు, అప్పార్ట్మెంట్లు నేరుగా డ్రైనేజీ నీటిని చెరువులోకి వదిలేస్తున్నాయి. దీంతో నీరు నిలిరంగులోకి మారి దుర్వాసన వ్యాపిస్తోంది.

**దోమలు, ఈగలు విపరీతం %-% జ్వరాల భయం**

చెత్త, మురుగు నీళ్లు కారణంగా చెరువు చుట్టుపక్కల దోమలు, ఈగలు విపరీతంగా పెరిగాయి. ఇప్పటికే డెంగ్యూ, వైరల్ ఫీవర్ కేసులు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

**ప్రజలూ తమ బాధ్యతను గుర్తించాలి..**

ప్రజలే చెరువు కాలుష్యానికి ప్రధాన కారణమని చెప్పడంలో తప్పు లేదు. చాలామంది చెత్తను చెరువు పక్కనే పారేస్తున్నారు. ఇళ్ల డ్రైనేజీ లైన్లను నేరుగా చెరువుకు కలిపేస్తున్నారు. ఈ పరిస్థితి మారాలంటే ప్రతి ఒక్కరు తమ బాధ్యతను గుర్తించాలి. చెరువులో చెత్త వేయకుండా, మురుగు నీళ్లు వదిలే పనిని ఆపితేనే మార్పు వస్తుంది.

**ప్రజల సహకారం లేకుండా శుభ్రత సాధ్యం కాదు..**

మున్సిపల్ అధికారులు ఎంత ప్రయత్నించినా ప్రజలు సహకరించకపోతే చెరువు రక్షణ అసాధ్యం.

“ప్రభుత్వం ఒక్కటే కాదు, మనం కూడా ముందుకు రావాలి. చెరువును మన ఇల్లు లాగా కాపాడితేనే కాలుష్యం తగ్గుతుంది.”

**మున్సిపల్ %-% ప్రజల కలసి కృషి అవసరం..**

తుమ్మచెరువును తిరిగి పునరుద్ధరించాలంటే ప్రభుత్వంతో పాటు ప్రజలూ చేతులు కలపాలి. స్వచ్ఛమైన వాతావరణం కోసం ప్రతి కుటుంబం బాధ్యతతో ముందుకు రావాలి.

తుమ్మచెరువు మన సొత్తు, మన ప్రాణాధారం. దాన్ని కాపాడటం మున్సిపల్ బాధ్యత మాత్రమే కాదు, మన అందరి ధర్మం. చెరువును శుభ్రంగా ఉంచితేనే మేడ్చల్ పట్టణం మళ్లీ స్వచ్ఛంగా, ఆరోగ్యంగా నిలుస్తుంది.

# బీసీ డిక్లరేషన్ పేరుతో మోసం చేసిన రేవంత్ సర్కార్

**- బీసీ మంత్రులై సీఎం..మంత్రి దుద్దిళ్ల కు వత్తాసు పలుకుడా**

**- రిజర్వేషన్ లేటైనా డిక్లరేషన్ అంశాలు అమలు చేయచ్చుగా**

**- రాబోయే రోజుల్లో బీసీలతోనే కాంగ్రెస్‌కు భూస్థాపితం తప్పదు**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మంథని ( ప్రశ్న న్యూస్)బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లతో పాటు మానీఫెస్టోను రాసిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అనాడు కల్లు తాగి మానీఫెస్టో రాసి ఉండవచ్చని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. శుక్రవారం మంథని పట్టణంలోని పూలే చౌక్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే పాదాలకు పూలు వేసి నివాళులు అర్పించి అనంతరం మీడియా తో ఆయన మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్‌లను 42శాతం ఇస్తామని ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్‌పేరుతో గొప్పగా కామారెడ్డిలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య తీసుకువచ్చి సభ నిర్వహించి అనేక విషయాలను ప్రకటించారన్నారు. ఒక్క బీసీ డిక్లరేషన్ 42శాతమే కాదు అనేక విషయాలను పొందుపర్చారని ఆ మానీఫెస్టోకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ చైర్మన్ అయితే రేవంత్‌రెడ్డి నాయకుడని అన్నారు. అయితే ఇప్పటి వరకు మానీఫెస్టో అమలు కాకపోవడాన్ని చూస్తుంటే కల్లు తాగి మానీఫెస్టో రాసిండా అనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. బీసీ డిక్లరేషన్‌లో 42శాతం రిజర్వేషన్‌లు ఆరు నెలల్లోనే పెంచుతామని చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు., రిజర్వేషన్‌ల విషయంలో అనేక ఆంక్షలు ఉండవచ్చని, రాజ్యాంగ బద్దంగా ఆలస్యం కావచ్చన్నారు. కానీ ఆరు నెలలలో ఎందుకు ప్రయత్నం చేయలేదని ఆయన ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌లో ప్రభుత్వ సివిల్ కాంట్రాక్టుల్లో 42శాతం రిజర్వేషన్‌లు,



బీసీ చిరు వ్యాపారులకు వ్యాపారాలు చేసుకునేందుకు రూ.10లక్షల వడ్డీలేని రుణాలు ఇస్తామని చెప్పి 22నెలలైనా ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు, కేవలం ఇటు ప్రజలను అటు బీసీలను మోసం చేయడానికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌లు కుట్ర చేశారన్నారు. అంతేకాకుండా జనగామ జిల్లాకు సర్వాయి సర్ధార్ పాపన్న పేరు పెడుతామని చెప్పిండ్లని, కానీ పీసీసీ అధ్యక్షులుగా ఉన్న మహేష్‌కుమార్ గౌడ్ మాత్రం ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గౌడ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే బీసీలు అయామకులు, తెలివితక్కువ వాళ్లని గ్రహించిన కాంగ్రెస్ 78ఏండ్ల తర్వాత కూడా భయపడకుండా రాజ్యం ఏలుతున్నారని అన్నారు. ఆనాడు సీఎం కేసీఆర్ హాయాంలో గౌడలకు మద్యం షాపుల్లో 15శాతం రిజర్వేషన్‌లు ఇచ్చారని, ప్రస్తుతం 25శాతం ఇస్తామని గొప్పలు చెప్పిండ్లే కానీ ఎక్కడా అమలు చేయలేదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. అంతేకాకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ హాయాంలో మంథని ఎమ్మెల్యేగా ప్రతిపక్షంలో ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ తనను సాధించాలని బీసీలను ఉసి గొల్పాలనే ఆలోచనతో మున్నూరు కాపు కార్పోరేషన్ కోరుకుంటున్నారని అన్నాడే తప్ప కావాలని చెప్పలేదన్నారు. అయినా బీసీ నాయకులు మాసారు గొప్పోడంటూ పాలాభిషేకాలు, సన్మానాలు చేశారన్నారు. కులగణన గొప్పగా చేశామని బీహార్‌లో చెప్పుకుంటూ అక్కడి ప్రజలను మోసం చేస్తున్నారని, కర్ణాటక, అస్సాం, తెలంగాణాలో మోసం చేస్తే మహారాష్ట్ర, హరియాణాలో ముఖం చెల్లని కాంగ్రెస్ ప్రస్తుతం బీహార్‌ను మోసం చేయాలని చూస్తుందన్నారు. ఆనాడు అర్డినెన్స్ తీసినం సరిపోతదని చెప్పి మళ్లీ గవర్నర్ దగ్గర ఉందన్నారని, మళ్లీ అది సరిపోతలేదని అసెంబ్లీలో బిల్లుపెట్టి ఇది పక్కగా ఉందని మంథని ఎమ్మెల్యే మాట్లాడినట్లు ఆయన గుర్తు చేశారు. అసెంబ్లీల్లో ఒక్కో మంత్రి ఒక్కో విదంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఆరు నెలల్లో బీసీ డిక్లరేషన్ 42శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని 22నెలలైనా అతీగతీ లేదని ఆయన విమర్శించారు. ఇంత పెద్ద బీసీ సమాజాన్ని చులకనగా చూస్తున్నారంటే అందుకు దుద్దిళ్ల శ్రీధర్ కారణమన్నారు. మూడు ఓట్లు ఉన్న కుటుంబం ఈ సమాజాన్ని మాయచేసి వాడుకుంటుందని, ఎదిగిన వాళ్లను అణిచివేస్తూ అధికారం చేజిక్కించుకున్నారని అన్నారు. అయితే బీసీ సామాజికవర్గానికి చెందిన వారు మంత్రులుగా ఉండి కూడా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌లకు వత్తాసు పలుకడం ఏంటని ఆయన ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌పై ఎవరూ కోర్టుకు వెళ్లవద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పితే రేవంత్‌రెడ్డితో ఉండే వ్యక్తి కోర్టుకు పోయాడని, ఈ విషయంపై మంత్రి పొన్నం ఎందుకు మాట్లాడటం లేదన్నారు. చట్టాలు, మానీఫెస్టోలు తయారు చేస్తూ గొప్పోళ్లుగా కీర్తించబడుతుంటే మంత్రులై ఉండి కోర్టుకు పోయి అబాసుపాలు అవుతారా అని అన్నారు. రిజర్వేషన్‌లో ఆలస్యం అయినా మిగిలిన అంశాలను అమలు చేయచ్చు కదా అనిప్రశ్నించారు. ప్రభుత్వ కాంట్రాక్ట్‌లో రిజర్వేషన్, బ్రాండి షాపులో 25శాతం కు ఇబ్బంది ఏంటన్నారు. తమ మంత్రులను సైతం మోసం చేసే చరిత్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌లదే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన డిక్లరేషన్ అంతా మోసమేనని, దుద్దిళ్ల సొంత డిక్లరేషన్ చేసుకున్నాడని ఆయన విమర్శించారు. ఆనాడు పూలేను, అంబేద్కర్‌ను ఈ సమాజానికి అర్థం కాకుండా చేసింది కాంగ్రెస్ పార్టీనేనని, అప్పటి నుంచి ఇప్పటి వరకు బీసీలను మోసం చేస్తూనే ఉందన్నారు. రాబోయే రోజుల్లో బీసీలతో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాకతప్పదని ఆయన హెచ్చరించారు.

PRAJA PRASHNA ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
శనివారం 11 అక్టోబర్2025

## సేవా దాతృత్వానికి మారుపేరు "తూడి లచ్చన్న"


**అనారోగ్యంతో మృతిచెందిన శంకరయ్య కుటుంబానికి లచ్చన్న ఆదరణ**

**రూ. 10 వేలు ఆర్థికసాయం అందజేత**



గంగాధర (ప్రశ్న న్యూస్)చొప్పదండి నియోజకవర్గం, గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సమాజిక వేత్త,టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న చొప్పదండి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న పలు సామాజిక సేవలు సేవా దాతృత్వానికి మారుపేరుగా నిలిచాయి. మల్లాపూర్ గ్రామానికి చెందిన కోలేపాక శంకరయ్య (45) గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో ఆసుపత్రుల్లో మెరుగైన చికిత్స కోసం భారీ ఖర్చుతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంది.లక్షల రూపాయలు వెచ్చించి చికిత్స అందిస్తున్నప్పటికీ శుక్రవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. శంకరయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తూడి లచ్చన్న తక్షణమే స్పందించి, మానవతా దృక్పథంతో మృతుని దహనసంస్కారాల కోసం రూ.10 వేలు నగదు ఆర్థిక సహాయాన్ని టీఎల్ యువసేన సభ్యుల చేతులమీదుగా అందజేశారు.అపదలో ఉన్న కుటుంబానికి తోడుగా నిలిచిన లచ్చన్నకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో మానవతా విలువలను నిలబెట్టే లచ్చన్న చొరవ ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డీఎస్పీ..!!



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 10: వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం జూలూరుపాడు సర్కిల్ కార్యాలయాన్ని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా డీఎస్పీకి. సీఐ, ఎస్సైలు స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ స్టేషన్లోని పలు రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను పరిష్కరించాలని సీఐ శ్రీలక్ష్మి ని ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి రెహమాన్ మాట్లాడుతూ పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ స్టేషన్‌కి వచ్చే వారితో మర్యాదగా మెలాగాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాల్లో గస్తీ పెంచాలని సూచించారు.100 పిర్యాదులపై స్పందించాలన్నారు, సీసీ కెమెరాలు ఆవశ్యకత గురించి ప్రజలకు వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మి, జూలూరుపాడు ఎస్ఐ బధావత్ రవి, చంద్రుగొండ ఎస్సై శివరామకృష్ణ, అన్నపురెడ్డి పల్లి ఎస్సై చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ లడ్డూ ఘటనపై మంత్రి కొండా సురేఖ ఆరా

**- లడ్డూ ఘటన లో ఎలాంటి లోపాలు జరుగలేదు**

**- ఆలయ ఈఓ : రమాదేవి**



వేములవాడ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి లడ్డూ ఘటనపై శుక్రవారం ఆరా తీశారు. ఘటనకు సంబంధించి సమగ్ర వివరాలు అందించాల్సిందిగా ఆలయ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరణ ఆలయ ఈఓ రమాదేవి అందించారు. లడ్డూపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అధికారులకు లేఖ రాసినట్టు ఈఓ స్పష్టం చేశారు. ఆలయంలో ఎక్కడా ఎటువంటి లోపం జరగలేదని ఈఓ తెలిపారు.అయితే, భక్తుల మనోభావాలను గౌరవించే క్రమంలో కీలక చట్టబద్ధ చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. ఎటువంటి తప్పిదాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలని మంత్రి కొండా సురేఖ కీలక సూచనలు చేశారు.అలాగే, ఆలయ ప్రతిష్టకు సంబంధించి తప్పుడు ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## యూట్యూబ్ చూసి హత్య.. స్నేహితుడిని ముక్కలుగా నరికేశాడు!

**-డబ్బు, బంగారం కోసమే ఈ ఘాతుకం**

**-యూట్యూబ్ చూసి హత్యకు ప్లాన్ చేసిన నిందితుడు**

హత్య ఎలా చేయాలి? సాక్ష్యాలను ఎలా మాయం చేయాలి? అని యూట్యూబ్ లో చూసి నేర్చుకున్న ఓ వ్యక్తి, మరో ఇద్దరితో కలిసి తన స్నేహితుడినే అత్యంత దారుణంగా హత్య చేశాడు. డబ్బు, బంగారం కోసం ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఈ కిరాతక హత్యకు సంబంధించిన వివరాలను ఖమ్మం ఏసీపీ తిరుపతిరెడ్డి గురువారం మీడియా సమావేశంలో వెల్లడించారు.కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన గట్ల వెంకటేశ్వర్లు (40) హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి కొంతకాలం క్రితం ఖమ్మం గ్రంథాలయంలో ఏపీకి చెందిన పరిమి అశోక్‌తో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం స్వలింగ సంపర్కానికి దారితీసింది. అడిగినప్పుడల్లా అశోక్‌కు వెంకటేశ్వర్లు డబ్బులు ఇస్తుండేవాడు. ఎం.ఫార్మసీ చదివిన అశోక్‌కు, స్థానిక ఆసుపత్రిలో పనిచేసే ఓ ఆయాతో వివాహేతర సంబంధం ఉంది. మరోవైపు, వ్యవసాయ పనుల సమయంలో బాలాపేటకు చెందిన పెంటి కృష్ణయ్యతో కూడా అశోక్‌కు పరిచయం ఉంది. ఈ ముగ్గురూ కలిసి వెంకటేశ్వర్లును హత్య చేసేందుకు పథకం వేశారు.వెంకటేశ్వర్లు వద్ద ఉన్న డబ్బు, బంగారం కాజేయాలనే దురుద్దేశంతోనే అశోక్ ఈ హత్యకు ప్లాన్ చేశాడు. హత్య ఎలా చేయాలి, శరీరాన్ని ఎలా ముక్కలు చేయాలో యూట్యూబ్ వీడియోలు చూసి తెలుసుకున్నాడు. పథకం ప్రకారం, గత నెల 15న వెంకటేశ్వర్లు ఖమ్మంలోని అశోక్ గదికి వచ్చి నిద్రపోయాడు. సెప్టెంబర్ 16వ తేదీ తెల్లవారుజామున, నిద్రలో ఉన్న వెంకటేశ్వర్లు గొంతును అశోక్ కత్తితో కోసి చంపేశాడు.

# అధికారులను మచ్చిక చేసుకుంటే అక్రమ భవనాలన్నీ సక్రమమే

**వరుస కథనాలు వస్తున్న పట్టించుకోని**
**పురపాలక సంఘం అధికారులు**
**అనుమతి లేకున్నా అడ్డగోలుగా నిర్మిస్తున్న భవనాలు**
**మైసమ్మగూడలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు**
**అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు**











మేడ్చల్ (ప్రశ్న న్యూస్)వడ్డించేవాడు మనవాడైతే, బంతిలో ఎక్కడ కూర్చున్నా మూలిగే బొక్క మనకే పడుతది అనేది పాత సామెత, అధికారులను మచ్చిక చేసుకుంటే అనుమతి లేకుండా ఎన్ని అంతస్తులు నిర్మిస్తే అన్ని భవనాలు సక్రమంగా ఉన్నట్లే అన్నది నేటి సామెత అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాల విషయంలో అచ్చం పైన చెప్పిన సామెతలానే ఉంది గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం అధికారుల తీరు. గత మూడు రోజులుగా వివిధ పత్రికలలో అక్రమ నిర్మాణాల విషయంలో వరుస కథనాలు వస్తున్నప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదు అధికారులు. గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో మొత్తం 15 వార్డులు ఉండగా ప్రతి వార్డులో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఒకరు జీం2 అంతస్తుల అనుమతులతో జీం5 లేదా ఆరు అంతస్తుల భవనాలు నిర్మాణాలు చేస్తుంటే మరొకరు రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని కమర్షియల్ నిర్మాణాలు చేస్తున్నారు. మరికొందరయితే వ్యవసాయ భూమిని నాలా కన్వర్షన్ లేకుండానే నిర్మాణాలు చేస్తున్నారు. ఇలా నిత్యం గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో ఏదో ఒక చోట ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా పురపాలక సంఘం అధికారులు ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టాన్ని కలిగిస్తున్నారు. ఇంతలా అక్రమాలు జరుగుతున్న వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలకు సమాధానాలు తెలియడం లేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని హైడ్ర తీసుకువచ్చి అక్రమార్కులకు చెమటలు పట్టిస్తుంటే గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం అధికారులు దానికి భిన్నంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.

**గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాలు..**

గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని మైసమ్మగూడలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. మల్లారెడ్డి విద్యాసంస్థలు ఉండటంతో విద్యార్థుల వసతి కోసం హాస్టళ్ల వ్యాపారానికి చాలా డిమాండ్ ఉంది. దీంతో కొందరు బిల్డర్ల అవతారమెత్తి ఇష్టానుసారంగా భారీ అంతస్తుల భవనాలను ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఎలాంటి సెట్ బ్యాక్స్ లేకుండా జీం2 అంతస్తుల అనుమతులతో ఐదు అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారు. ఇలాంటి అక్రమాలను అరికట్టేందుకే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారని అధికారుల చేతివాటం ఉండటంతో ఇలాంటి నిర్మాణాల జోలికి వెళ్ళడం లేదని పలువురు స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**మూడు పురపాలక సంఘాలకు ఒక్కటే టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంజన..**

గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ గా విధులు నిర్వర్తిస్తున్న సంజన అనే అధికారిణి ఒక్కరే గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో రెండు రోజులు, దుండిగల్ పురపాలక సంఘం కార్యాలయంలో రెండు రోజులు, గడ్డపోతారం పురపాలక సంఘం కార్యాలయంలో రెండు రోజులు విధులు నిర్వహిస్తుండగా ఒక్కొక్క పురపాలక సంఘం కార్యాలయంలో కేవలం రెండు రోజుల పాటు విధులు నిర్వహించడంతో గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అసిస్టెంట్ సంజన అనే అధికారిణి కంటే అధికారిణి అసిస్టెంట్లకే ఏ చోట నిర్మాణాలు చేపడుతున్నారో విషయాలు తెలియనివ్వకపోవడం వల్లే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా ఇప్పటికైనా గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం కార్యాలయానికి పూర్తి స్థాయి టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ను నియమించాలని పురపాలక సంఘం ప్రజలు పత్రికా ముఖంగా సంబంధిత శాఖ అధికారులను కోరుతున్నారు.

## హామీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలి.

**కాంగ్రెస్ బాకీ కార్డ్' విడుదల చేసిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి,**




మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ రూపొందించిన బాకీ కార్డును బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి ఆరు గారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారనీ ఆరోపించారు. హౌస్ అరెస్టులు చేస్తే బిఆర్ఎస్ పార్టీ భయపడేది కాదనీ , ఎన్ని అరెస్టులు చేసిన, కేసులు పెట్టిన కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ భయపడేది కాదని ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే కాంగ్రెస్ బాకీ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు.ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. కాగా బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులోనీ వివరాలను వివరించాలని దిశ నిర్దేశం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయన్నారు. మోసపోతే గోస పడతామని ఎన్నికలకు ముందు కేసీఆర్ పదే పదే చెప్పారు, అదే ఇవాళ నిజమైందన్నారు. ఎకరానికి రూ.15,000 ఇస్తామన్న హామీ ఏమైంది? అది బాకీ, రూ.2 లక్షల రుణమాఫీ ఊసేలేదు, అది బాకీ, రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి చేతులెత్తేశారు,అది కూడా బాకీనే. ఇవన్నీ బాకీ కాదా?" అని ప్రశ్నించారు. 2 లక్షల ఉద్యోగాల హామీ బాకీ. నెలకు రూ.4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి, 22 నెలలుగా ప్రతి నిరుద్యోగికి వేలల్లో బాకీ పడింది. ఈ మోసానికి కాంగ్రెస్ ఏం సమాధానం చెప్తుంది? "మహాలక్ష్మి పథకం పేరుతో ఆడబిడ్డలను ఇంత దారుణంగా మోసం చేసిన ప్రభుత్వం మరొకటి లేదు,నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పినరు బాకీ పెట్టారు. ఈ ప్రభుత్వం వచ్చాక పెళ్లైన ఆడబిడ్డలకు తులం చొప్పున బంగారం బాకీ అయ్యారని వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు జయరాజ్,ఆర్ కె శ్రీనివాస్, విశ్వం, మాయ. మల్లేశం, కో కన్వీనర్లు గడ్డమీద కృష్ణ గౌడ్ లింగారెడ్డి, మెదక్ హవేలీఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు ఎం అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఆంజనేయులు, నాయకులు ప్రభు రెడ్డి, కిష్టయ్య, ఎలక్షన్ రెడ్డి,ఇస్మాయిల్, బట్టి. ఉదయ్, సాంబశివరావు, శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి నారాయణ, ప్రభాకర్ రాములు, బాలయ్య, మోహన్, మండల నాయకులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసం నిరంతర వాహన తనిఖీలు

**జిల్లా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ : గంధం వంశీధర్**

**సిరిసిల్లలో రవాణా శాఖ ఆకస్మిక తనిఖీలు %-% 10 వాహనాలు సీజ్**





వేములవాడ / సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి ఆదేశాల మేరకు, జిల్లా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గంధం వంశీధర్ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పత్రాలు సరిగా లేని, అధిక లోడుతో ప్రయాణిస్తున్న 10 వాహనాలను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.వాహన యజమానులు తమ వాహనాలకు సంబంధించిన టాక్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్, భీమా,పొల్యూషన్ సర్టిఫికేట్, పర్మిట్ పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. పత్రాలు లేని వాహన యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

టాక్స్ చెల్లించకుండా రోడ్డుపై వాహనాలు నడిపే యజమానులు 200 శాతం అపరాధ పన్నుతో టాక్స్ చెల్లించాల్సి వస్తుందని అధికారులు స్పష్టం చేశారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు, కార్ల చెల్లుబాటు కాలం కొనుగోలు చేసిన సంవత్సరం నుంచి 15 సంవత్సరాల వరకే ఉంటుందని పేర్కొన్నారు.

15 సంవత్సరాలు పూర్తైన వాహనాలకు గ్రీన్ టాక్స్ చెల్లించి మరో 5 సంవత్సరాల పునరుద్ధరణ చేసుకోవాల్సి ఉంటుందని,లేకపోతే అలాంటి వాహనాలు సీజ్ చేయబడతాయని తెలిపారు.

అలాగే ప్రతి వాహనానికి ముందు%-%వెనుక ఒరిజినల్ రెడియం స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండాలని, ముఖ్యంగా ట్రాక్టర్%-%ట్రైలర్ వాహనాలపై రెడియం లేకుంటే రూ.1,000 నుండి రూ.2,000 వరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.ఈ సందర్భంగా మోటారు వాహన తనిఖీ అధికారి గంధం వంశీధర్ మాట్లాడుతూ, "వాహన యజమానులు రవాణా శాఖ నిబంధనలు కచ్చితంగా పాటించాలి. పత్రాలు లేకుండా లేదా ఫిట్నెస్ లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధం. ప్రజల ప్రాణ భద్రత,రోడ్డు సురక్షిత ప్రయాణం కోసం ఈ తనిఖీలు చేపడుతున్నాము. అందరూ సహకరించాలి" అని అన్నారు.

తనిఖీల్లో సహాయక మోటారు వాహన అధికారి పృథ్వీరాజ్ వర్మ,సిబ్బంది ప్రశాంత్, సౌమ్య,రమ్య పాల్గొన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
శనివారం 11 అక్టోబర్2025

# కృష్ణవేణి తీరంలో పవిత్ర క్షేత్రాలు



**పుష్కరాల సమయంలో కృష్ణలో స్నానాదులు, పూజలు, దానధర్మాలు, పితృ దేవతలకు పిండప్రదానాలు, జపాలు చేస్తే పుణ్య ఫలాలు సంప్రాప్తిసాయని పురాణాలు చెబుతున్నాయి. పుష్కరాలలో నదీ స్నానం చేస్తే పన్నెండు సంవత్సరాలపాటు ఆ నదులలో నిత్యం స్నానం చేసినంత పుణ్య ఫలం లభిస్తుందంటారు. అలాగే జన్మజన్మల పాపాలూ నశించి, మోక్షప్రాప్తి కలుగుతుంది. ఏ నదికి పుష్కరాలు వస్తాయో ఆ నదిపేరును మనం స్నానం చేసేటప్పుడు ముమ్మారు మనస్సులో తలచుకున్నా కొంతమేర పుష్కర స్నానఫలితం పొందచ్చునని శాస్త్రవచనం.**

పుష్కర కాలంలో చేసే ఆయా కర్మల వలన శారీరక, మానసిక మలినాలు తొలగి పవిత్రత, ఆధ్యాత్మిక తేజస్సు కలుగుతాయి. బంగారం, వెండి, భూమి, ధనం, గోవులు, ధాన్యం, లవణం, రత్నాలు, అశ్వం, పండ్లు, బెల్లం, వస్త్రాలు, తైలం, కూరగాయలు, తేనె, పీట, అన్నం, పుస్తకం %ా% ఇలా ఎవరి శక్తిని బట్టి వారు ఈ పుష్కర సమయంలో దానం చేస్తే పుణ్య ఫలాలు సిద్ధిస్తాయంటారు.మహారాష్ట్రలోని సహ్యాద్రి పర్వతశ్రేణిలో మహాబలేశ్వరం వద్ద ఉద్భవించిన క ృష్ణా నది మహాబలేశ్వర లింగం పైనుంచి ప్రవహించి నదిగా మారింది. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహించి ఆంధ్రప్రదేశ్‌లోని హంసలదీవి మీదుగా ఏటిమొగ, ఎదురుమొండి వద్ద బంగాళాఖాతంలో కలుస్తోంది. తుంగభద్ర, వేణి, మూసీ, దిండి, పాలేరు, మున్నేరు దీనికి ఉప నదులు. వీటిలో తుంగభద్ర, మూసీ నదులు ఇతర జీవ నదులకు మల్లే ప్రఖ్యాతి చెందాయి. క ృష్ణానది పుష్కర కాలంలో ఆయా నదిలో స్నానాదికాలు, జప, తపాలతో పాటు ఆయా నదికి సమీపంలో ఉన్న ఆలయాల సందర్శనం ఆధ్యాత్మికానందాన్ని సొంతం చేయడంతో పాటు, మానసికానందన్నిచ్చి, పుణ్య ఫలాలు సొంతమవుతాయని పెద్దలు చెబుతారు. ఆకారణంగా నదికి సమీపంలోనూ, నది ఒడ్డున ఉన్న ఆలయాల సందర్శనం సర్వ విధాల మేలు చేస్తుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. మహారాష్ట్ర నుంచి కర్ణాటక లోకి ప్రవేశించిన క ృష్ణా నది మహబూబ్ నగర్ జిల్లాకు సమీపంలో మక్తల్ మండలంలో తెలంగాణలోకి ప్రవేశిస్తుంది.

**దత్తాత్రేయ స్వామి దేవాలయం వల్లభాపురం(మక్తల్ )**

మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ మండల కేంద్రంలో గల వల్లభాపురం గ్రామంలో వెలసిన మహిమాన్వితమైన దత్తాత్రేయ క్షేత్రం శ్రీపాద శ్రీవల్లభ స్వామి దేవాలయం . దత్తాత్రేయ స్వామి మొదటి అవతారమైన శ్రీపాద శ్రీవల్లభ స్వామి వెలసిన క్షేత్రమిది. శ్రీపాద శ్రీవల్లభ స్వామి జన్మ స్థలం పిఠాపురం అయితే తన తపస్సు, ధ్యానం అన్ని కురవాపురం లోనే జరిగాయని పురాణాల ద్వారా అవగతమవుతోంది. వల్లభాపురం తెలంగాణా, కర్ణాటక సరిహద్దుల్లో ఉన్న మహిమాన్విత దత్త క్షేత్రం. క ృష్ణా నదికి ఇవతలి వైపు వల్లభాపురం ఉండగా, అవతలి వైపు కురువాపురం ఉంటుంది.

కృష్ణా నది సమీపంలో వెలసిన మహిమాన్విత దత్త పీఠమిది. శ్రీపాద శ్రీవల్లభ స్వామి దేశమంతా తిరుగుతూ, ఈ క్షేత్రానికి వచ్చి కొన్ని రోజులు ఇక్కడ నివాసముండి భక్తుల కష్టాలు తీర్చాడట. కష్టాలు, కలతలతో బాధపడేవారు, దుష్ట శక్తుల బారి నించి విముక్తి కోరుకునేవారు ఇక్కడ స్వామిని పూజిస్తే కోరికలు నెరవేరుతాయని స్థల పురాణం చెబుతోంది.

కురుపురం, కురువాపురం, కురుంగడ్డ తదితర పేర్లతో పిలుచుకునే శ్రీపాద శ్రీవల్లభ క్షేత్రం తెలంగాణ కర్ణాటక సరిహద్దులో ఉంది. మక్తల్ నుంచి అనుగొండ వెళ్ళే బస్సులో పంచదేవ్ పహాడ్ గ్రామాన్ని చేరుకుని అక్కడ నుంచి సమీపంలోనే ఉన్న కురుపురం చేరుకోవచ్చు. కురుపురం ఒక ద్వీపంలో ఉంది. చుట్టూ క ృష్ణా నది. ఈ నది దాటితే స్వామి వారి ఆలయం ఉంది. శ్రీపాద శ్రీవల్లభులు చాలా సంవత్సరాలు కురుపురంలో తపస్సు చేశారు. శ్రీపాద శ్రీ వల్లభ స్వామి తపస్సు చేసిన ఈ ప్రాంతంలో ఒక చిన్న ఆలయం ఉంది. సమీపంలోనే వాసుదేవానంద సరస్వతి స్వామి వారు తపస్సు చేసిన గుహ, శివాలయం దర్శించుకోవచ్చు. కురు మహారాజుకు జ్ఞాన సిద్ధి కలిగిన ప్రదేశం కాబట్టి కురుపురమనే పేరు వచ్చింది. దీనికి సమీపంలోనే పంచదేవ పహాడ్ ఉంది. మక్తల్ మండలంలో ఉన్న ఈ క్షేత్రంలో పాండురంగ స్వామి, శ్రీలక్ష్మీనరసింహ స్వామి, ఆంజనేయ స్వామి, రాఘవేంద్ర స్వామి, వినాయకునితో పాటు అనఘ దత్త దేవాలయాలు ఒకే చోట దర్శనమిస్తాయి.

**ఆంజనేయ స్వామి ఆలయం, బీచుపల్లి**

మహబూబ్ నగర్ జిల్లా ఇటిక్యాల మండలం క ృష్ణా నది ఒడ్డున బీచుపల్లి గ్రామంలో వెలసిన మహిమాన్విత ఆలయమిది. పదహారవ శతాబ్దానికి చెందిన ఈ ఆలయం, తొమ్మిదవ శతాబ్దానికి చెందిన చోళ రాజ్యంలో ప్రాచుర్యం పొందిందని ఇక్కడి చారిత్రక ఆధారాల ద్వారా అవగతమవుతోంది. ఇక్కడ స్వామిని బీచుపల్లిరాయుడని భక్తులు భక్తితో పిలుచుకుంటారు. ఇక్కడ ఈ ఆలయంలో స్వామివారి మొదటి పూజను బోయవారు చేయడం ఈ ఆలయం విశేషంగా చెబుతారు. స్వామి వారి ఆదేశం మేరకు ఈ సంప్రదాయం ఇలా కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఇక్కడ స్వామివారిని వ్యాస రాయల వారు ప్రతిష్ఠించినట్లు ఇక్కడి స్థల పురాణాలు చెబుతున్నాయి. అలాగే రెండు శతాబ్దాల క్రితం గద్వాల రాజులు ఈ ఆలయాన్ని పునర్నిర్మించినట్లు చారిత్రక ఆధారాల ద్వారా అవగతమవుతోంది. గర్భాలయంలో స్వామివారి మూర్తితోపాటు ఎడమ వైపున మహేశ్వర లింగం, కుడివైపున సీతా లక్ష్మణ సహిత శ్రీరాముడు కొలువుదీరి ఉన్నారు.


**సోమేశ్వర స్వామి ఆలయం, సోమశిల:**

మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న సోమశిలలో సోమేశ్వర స్వామి ఆలయం ఉంది. ప్రశాంతమైన వాతావరణం, ప్రక ృతి అందాల నేపథ్యంగా అలరారుతున్న ఈ దివ్యాలయం ప్రాంగణంలోని కృష్ణా నదిలో పుష్కర స్నానాదికాలు చేస్తే విశేష పుణ్యఫలాలు సొంతమవుతాయని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. సోమశిలలోని శ్రీలలితా







సోమేశ్వర స్వామి దేవాలయాన్ని ఏడవ శతాబ్దంలో నిర్మించినట్లు చెబుతారు. శ్రీశైలం ప్రాజెక్టు వల్ల ఈ ఆలయం నదిలో మునిగిపోకుండా గట్టున ఆలయాన్ని తిరిగి పునర్నిర్మించారు. ఈ ఆలయం పదిహేను ఆలయాల సముదాయంగా విరాజిల్లుతోంది. జ్యోతిర్లింగాలుగా ప్రసిద్ధమైన ద్వాదశ లింగాల ప్రతిరూపాలను ఒకే చోట ఆలయంలో ప్రతిష్టించారు. ఈ ఆలయాలలోని అన్ని గర్భగుడుల లలాట బింబంగా గజలక్ష్మి ఉండడం ఈ ఆలయ విశేషంగా చెబుతారు. ఆలయం ముందు భాగంలో రెండు శాసనాలున్నాయి. కళ్యాణి చాళుక్య చక్రవర్తి త్రైలోక్య మల్ల ఒకటవ సోమేశ్వరుని పాలన కాలంలో, కాకతీయ మహారాజు రెండో ప్రతాప రుద్రుని కాలంలోనూ ఈ శాసనాలు వేసినట్లు ఇక్కడి ఆధారాల ద్వారా అవగతమవుతోంది.

**అలంపురం ఆలయాలు**

అలంపురం సమీపంలో క ృష్ణా, తుంగభద్ర నదులు సంగమించడం వల్ల ఈ ప్రాంతాన్ని దక్షిణకాశిగా అభివర్ణిస్తూ ఉంటారు. మహబూబ్‌నగర్‌కి 90 కిలోమీటర్ల దూరంలోనూ, హైదరాబాద్‌కి 200 కిలో మీటర్ల దూరంలోనూ నెలకొని ఉన్న అలంపురం అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదవది. అలాగే, ఈ క్షేత్రంలో నవ బ్రహ్మలు కొలువై ఉన్నారు. క్రీస్తు శకం ఏడవ శతాబ్దంలో బాదామీ చాళుక్యులు ఈ ఆలయాలను నిర్మించారు. అలంపురం చుట్టూ నల్లమల అడవులు వ్యాపించి ఉన్నాయి. తుంగభద్ర నది ఎడమ గట్టున అలంపురం ఆలయం ఉంది. శాతవాహన, బాదామీ చాళుక్యులు, కాకతీయులు, విజయనగర సామ్రాజ్యాధిపతులు, గోల్కొండకి చెందిన కుతుబ్ షాహీ ల కాలంలో ఈ ఆలయం అభివ ృద్ధి చెందింది. జోగులాంబ, బ్రహ్మేశ్వరస్వామి వార్ల ఆలయాలు చారిత్రక ప్రసిద్ధి చెందినవి. అలంపురాన్ని పూర్వం హలంపురంగానూ, హటాంపురంగానూ వ్యవహరించేవారని క్రీస్తు శకం 1101 సంవత్సరం నాటి శాసనం తెలియజేస్తోంది. ఈ శాసనం పశ్చిమ చాళుక్య రాజు త్రిభువనమల్ల విక్రమాదిత్య-4 కాలం నాటిది. జోగుళాంబ ఆలయం అలంపురంలో ఆగ్నేయ దిశగా నెలకొని ఉంది. ఈ ఆలయాన్ని 14వ శతాబ్దంలో బహమనీ సుల్తానులు ధ్వంసం చేయగా, జోగులాంబ, చండి, ముండి విగ్రహాలను బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో భద్రపర్చారు. కొద్ది సంవత్సరాల క్రితం జోగులాంబ ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు. సతీదేవికి చెందిన పై దవడ పంటితో సహా ఇక్కడ పడినట్టు పురాణకథనం. అమ్మవారు ఉగ్రరూపంతో దర్శనమిస్తారు. మొదట అమ్మవారి విగ్రహం ఇక్కడున్న బాల బ్రహ్మేశ్వరాలయంలో ఉండేది. 2008లో అమ్మవారికి ప్రత్యేకంగా ఆలయాన్ని నిర్మించి, తిరిగి ప్రతిష్టించారు. అలంపూర్‌కు ఈశాన్యంలో క ృష్ణా, తుంగభద్ర నదుల సంగమ ప్రాంతంలో కూడవెల్లి అనే గ్రామంలో సంగమేశ్వరాలయం ఉండేది. ఈ గ్రామం, ఆలయం శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం వల్ల ముంపునకు గురికావడంతో ఇక్కడి సంగమేశ్వరాలయాన్ని తరలించి అలంపూర్‌లో పునర్నిర్మించారు. ఈ ఆలయ శిల్పసంపద ఆకట్టుకుంటుంది. ఈ దేవాలయం కూడా చాళుక్యుల నిర్మాణ శైలిలోనిదే. అలాగే, అలంపురం సమీపంలోని పాపనాశంలో ఇరవై దేవాలయాలు ఒకేచోట ఉండటం వల్ల అలంపురం ఆలయాల పట్టణంగా కూడా ప్రసిద్ధి చెందింది. ఏడవ శతాబ్ది నుంచి 17వ శతాబ్ది వరకూ దక్షిణాపథాన్ని పరిపాలించిన రాజవంశీయుల శాసనాలు ఇక్కడ ఉన్నాయి. ప్రాచీన శిల్పకళకు కాణాచి అయిన ఈ ఆలయం అడుగడుగునా విజ్ఞాన విశేషాలకు ఆలవాలంగా ఉంది. వైదిక మతానికి చెందిన ఆలయాలు, జైన, బౌద్ధుల కాలం నాటి శిల్పనిర్మాణాలు ఇక్కడ ఎన్నో దర్శనమిస్తాయి.ఈ ఆలయం మహాద్వారాన్ని రాష్ట్ర కూటుల హయాంలో నిర్మించినట్టు చారిత్రక కథనం. కాకతీయుల కాలంలో ఇక్కడ మండపాలను నిర్మించారు. శ్రీక ృష్ణ దేవరాయలు రాయచూర్ నుంచి ఈ ఆలయానికి వచ్చి అనేక మాన్యాలిచ్చినట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి.

**శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, మట్టంపల్లి, నల్గొండ జిల్లా**

నల్గొండ జిల్లా హుజూర్‌నగర్ సమీపంలోని మట్టంపల్లి గ్రామంలో కృష్ణా నదీ తీరాన శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నాడు. తెలుగునాట పంచ నారసింహ క్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రమే మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం. ఈ ఆలయానికి దాదాపు వెయ్యేళ్లకు పైగా చరిత్ర ఉంది. మట్టపల్లిలో వెలసిన స్వామి కొన్నాళ్లు ఎవరికీ కనిపించకుండా గుహలో దాగి ఉండేవాడట. ఇదే గుహలో భరద్వాజ మహర్షి తపస్సు చేయడంతో ప్రత్యక్షమైన స్వామి ఇక్కడే వెలిశాడని, ఒక్క భరద్వాజ మహర్షి మాత్రమే అప్పట్లో స్వామివారిని ఆరాధించుకునేవారని ప్రతీతి. ఈ ఆలయంలో దేవనాగరి లిపిలో ఉన్న శిలాశాసనం ఆధారంగా ఈ ఆలయం 1100 సంవత్సరాల కిందటిదని తెలుస్తోంది. కొండ మీద స్వామి స్వయంభువుగా వెలిశాడు. ఇక్కడ స్వామితో పాటే ఒక దక్షిణావ ృత శంఖం కూడా ఆవిర్భవించింది. గుంటూరు జిల్లాలోని తంగెడ గ్రామానికి చెందిన మాచిరెడ్డి అనే భక్తుడికి స్వామి కలలో కనిపించి, తాను ఇక్కడ కొండగుహలో వెలిశానని, తనను వెలికితీసి, పునఃప్రతిష్టించమని ఆదేశించాడట. ఆ భక్తుడు గుహలోనున్న స్వామి విగ్రహాన్ని వెలికితీసి, ఆలయం నిర్మించినట్లు ఇక్కడి స్థలపురాణాలు చెబుతున్నాయి. నాటి నుంచి ఈ ఆలయంలో రాజ్యలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భక్తులు పూజించడం మొదలైంది. ఈ ఆలయంలో స్వామివారికి ప్రీతిపాత్రమైన ఆరె ఆకులను దండలుగా చేసి అలంకరిస్తారు. పశ్చిమాభిముఖంగా ఉన్న స్వామివారి గుహాలయానికి అనుకుని గోదాదేవి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, నాగేశ్వర ఆలయం తదితర ఆలయాలు ఉన్నాయి. ఈ క్షేత్రానికి యమమోహిత క్షేత్రమని కూడా పేరుంది. యమధర్మరాజు స్వయంగా ఈ ఆలయంలో స్వామి వారి చుట్టూ ప్రదక్షిణలు చేయడం వల్ల దీనికాపేరు వచ్చిందంటారు.

హైద్రాబాద్ నుంచి వచ్చే భక్తులు రోడ్డు మార్గంలో కోదాడ వరకు వచ్చి అక్కడ నుంచి ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు. అలాగే మిర్యాలగూడ మీదుగా కూడా ఇక్కడకు చేరుకోవచ్చు.

**శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం, దామెరచర్ల**

నల్గొండ జిల్లా దామెరచర్ల మండలంలో విష్ణుపురానికి సమీపంలో క ృష్ణా, మూసీ నదుల సంగమ క్షేత్రంలో వెలసిన పుణ్య క్షేత్రమిది. ఇదో ప్రాచీన మహానగరం. 11,12 శతాబ్దాల కాలంలో ఈ క్షేత్రం గొప్ప ఓడరేవుగా ఉండేదని, వోడపల్లి కాలక్రమంలో వాడపల్లిగా, వజీరాబాద్ గా మారిందని చెబుతారు. అలాగే ఈ ప్రాంతాన్ని పూర్వం బదరికారణ్యం అని పిలిచేవారు. ఆరు వేల సంవత్సరాలకు పూర్వం అగస్త్య మహాముని, తన ధర్మపత్ని లోపాముద్రతో శివకేశవులను తన పూజా కావిడిలో ఉంచుకుని, వారిని ప్రతిష్టించే పవిత్ర ప్రదేశం కొరకు ముల్లోకాలు తిరుగుతూ భూలోకం చేరారట. ఉత్తరకాశీకి వెళ్ళే క్రమంలో ఈ బదరికారణ్యాన్ని చేరుకున్నారట. ఈ పవిత్ర క్షేత్రంలోకి రాగానే నరసింహ స్వామి తానా ప్రదేశంలోనే ఉండ దలచినట్లు ఆకాశవాణి వినిపించిందట. అంతట ఆ ముని దంపతులు శ్రీ లక్ష్మీసమేతునిగా నరసింహుని ప్రతిష్ఠించి ఈ క్షేత్ర పవిత్రతను ఇనుమడింప చేశాడని ఇక్కడి స్థల పురాణాల ద్వారా అవగతమవుతోంది. మరో కథనం మేరకు వ్యాస భగవానుడి కోరిక మేరకు లక్ష్మీనరసింహ స్వామి ఈ క్షేత్రంలో కొలువుదీరినట్లు చెబుతారు. ఈ ఆలయం దక్షిణ ముఖంగా ఉంటుంది. విష్ణుకుండినులు, చాళుక్యులు, కుందూరు చోళులు, రేచర్ల పద్మ నాయకులు, రెడ్డి రాజులు ఈ ప్రాంతాన్ని పాలించినట్లు తెలుస్తోంది. శిథిలమైన ఆలయాన్ని 13వ శతాబ్దంలో అనవేమారెడ్డి పునర్నిర్మాణం చేసి వసతులు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఎరయ తొండయ చోళుడు క్రీ.శ. 1050, 1065 మధ్య అద్భుతమైన వాడపల్లి దుర్గాన్ని అభివృద్ధి చేసినట్లు తెలుస్తోంది. 12వ శతాబ్దంలో రెడ్డి రాజులు ఈ ప్రదేశంలో పట్టణ నిర్మాణానికై తవ్వకాలు జరుపుతుండగా స్వామి వారి విగ్రహం బయట పడిందని, వారు అక్కడే ఆ విగ్రహాన్ని ప్రతిష్టించి క్రీ.శ. 1377లో ఆలయ నిర్మాణం చేసినట్లు శాసనాల ద్వారా అవగతమవుతోంది.

**పుష్కరాల సమయంలో దర్శించుకోదగ్గ ఇతర ఆలయాలు**

వీటితో పాటు మాగనూరు మండలం తంగిడి పుష్కర ఘాట్ సమీపంలోని వల్లభేశ్వరస్వామి ఆలయం, దత్తాత్రేయస్వామి ఆలయం, రామలింగేశ్వరస్వామి, గుడెబల్లూరు ఘాట్ స్వయంభూ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి, మక్తల్ మండలం పస్పుల ఘాట్ సమీపంలోని శ్రీదత్తాత్రేయస్వామి . పరెవుల ఘాట్ సమీపంలోని శంకర లింగేశ్వర స్వామి ఆలయాలు దర్శించుకోవచ్చు. అలాగే ఆత్మకూరు మండలం నందిమళ్ల ఘాట్ సమీపంలోని శివాలయం, మూలమళ్ల ఘాట్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయం, జూరాల ఘాట్ దగ్గర శివాలయాలు. పెబ్బేరు మండలం రంగాపూర్ ఘాట్ సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకునే వీలుంది. ధరూర్ మండలం పెద్దచింతరేవుల ఘాట్ ఆంజనేయస్వామి ఆలయం, వీపనగండ్ల మండలం పెద్దమరూర్ ఘాట్ ఈశ్వర ఆలయం, జటప్రోలు మదనగోపాల స్వామి, కొల్లాపూర్ మండలం సింగోటం శ్రీలక్ష్మీనర్సింహ్మాస్వామి ఆలయం, శ్రీ అగస్తేశ్వర ఆలయాలు కూడా పుష్కరాల సమయంలో దర్శించుకోవచ్చు. అలాగే, అమరగిరి ఘాట్ అమరేశ్వర ఆలయం, పెబ్బేరు మండలం గుమ్మడం ఘాట్ సమీపంలోని చెన్నకేశవస్వామి ఆలయం, రామ్‌పూర్ ఘాట్ శ్రీరామాలయం, ముంగమందిన్నె ఘాట్ శ్రీ ఆంజనేయస్వామి, రామాలయాలు. వీపనగండ్ల మండలం చెల్లపాడు ఘాట్ శివాలయం, కొల్లాపూర్ మండలం మంచాలకట్ట, మల్లేశ్వరం ఘాట్ సమీపంలోని శ్రీ రామతీర్థస్వామి ఆలయం, శివాలయం. అచ్చంపేట మండలం పాతాళగంగ పుష్కరఘాట్ దగ్గర్లోని దత్తాత్రేయ స్వామి ఆలయాలను దర్శించుకోవచ్చు. వీటితో పాటు ధరూర్ మండలం నెట్టెంపాడు శివాలయం, ఉప్పేరు, రేవులపల్లి ఘాట్ సమీపంలోని శివాంజనేయస్వామి ఆలయాలు, గద్వాల మండలం రేకులపల్లి ఘాట్ ఆంజనేయస్వామి ఆలయం, నదీ అగ్రహారం రామావధూత మఠం, బీరెల్లి చెన్నకేశవస్వామి ఆలయాలు, అలంపూర్ మండలం క్యాతూరు వెంకటేశ్వరస్వామి ఆలయం, గొందిమళ్ల ఘాట్ సమీపంలోని జూంకారేశ్వరీదేవి ఆలయాలు కూడా పుష్కర సమయంలో దర్శించుకునే మహద్భాగ్యం కలుగుతుంది.

## పేదింటి విద్యార్థిని చదువుకు తెలంగాణ జాగృతి అండ



హైదరాబాద్( ప్రశ్న న్యూస్)పేదింటి విశ్వకర్మ కార్మిక కుటుంబానికి తెలంగాణ జాగృతి అండగా నిలిచింది. హైదరాబాద్ లోని ముషీరాబాద్ కు చెందిన శామీర్ పేట నరేంద్రాచారి, స్వప్న దంపతుల కుమార్తె ఆశ్రిత మల్లారెడ్డి టెక్నికల్ క్యాంపస్ లో ఇంజనీరింగ్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో సీటు సాధించారు. రెక్కల కష్టంపై బతికే నరేంద్రాచారి హఠాన్మరణం పాలవడంతో బిడ్డ చదువు అగమ్యగోచరంగా మారింది. విద్యార్థిని తల్లి స్వప్నకు కుమార్తె కాలేజీ ఫీజు చెల్లించడం భారంగా మారింది. ఈ నేపథ్యంలో విశ్వకర్మ టీవీ చానల్ నిర్వాహకుడు నర్సింహా చారిని సంప్రదించగా ఆయన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకి ఆశ్రిత పరిస్థితిని వివరించారు. ఆమె ముందుకు వచ్చి ఆశ్రిత ఫీజు చెల్లిస్తానని భరోసానిచ్చారు. మొదటి సంవత్సరం ఫీజు మొత్తాన్ని శుక్రవారం ఆశ్రిత, ఆమె తల్లి స్వప్నకు అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.



## బిసీ లను మోసం చేసిన రేవంత్ సర్కార్: ప్రతికంఠం పూర్ణచందర్ రాజు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)రాష్ట్రంలో బిసీ లకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చెల్లని జీవో లు తీసి బిసీ లను మోసం చేయడమే కాకుండా అనుయాయులతో కోర్టులో కేసులు వేయించి బిసీ లలో చీలికలు తెచ్చే ప్రయత్నం చేస్తున్న రేవంత్ సర్కార్ కు త్వరలో తగిన గుణపాఠం లభిస్తుందని ఆత్మకూరు మాజీ జెడ్పీటీసీ, రాష్ట్ర బిసీ ఫెడరేషన్ కులాల సమితి ప్రధాన కార్యదర్శి ప్రతి కంఠం పూర్ణచంద్ర రాజు విమర్శించారు.ధైర్యం వుంటే 42 శాతానికి చట్టం అనుమతి తెచ్చి ఎన్నికలు జరిపించాలని వారు అన్నారు. బిసీ కుల గణన కూడా పూర్తి స్థాయిలో కాలేదని పట్టణ ప్రాంతాల్లో చేయలేదని వారు అన్నారు.చట్ట సవరణకు రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం పొంది వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి ప్రతి కంఠం హేమలత, మరియు బీసీ నాయకులు కృష్ణమూర్తి, బిక్షపతి,బిసి కుల సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వున్నారు.

## గిరిజన బాలికలను కిడ్నాప్ చేసి అడవిలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారం

ఝార్ఖండ్‌లో అత్యంత దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. గర్హ్వా జిల్లాలో ఇద్దరు గిరిజన బాలికలను కిడ్నాప్ చేసిన దుండగులు అడవిలోకి తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. నవరాత్రి ఉత్సవాల సమయంలో జరిగిన ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఒక నిందితుడిని అరెస్ట్ చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు.

పోలీసుల కథనం ప్రకారం.. రంకా పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగరి గ్రామానికి చెందిన ముగ్గురు బాలికలు తమ స్నేహితులతో కలిసి నవరాత్రి జాతరకు వెళ్లారు. జాతర ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, మార్గమధ్యంలో ఓ స్కార్పియో వాహనం వారి వద్ద ఆగింది. అందులో నుంచి దిగిన నలుగురు వ్యక్తులు బలవంతంగా ఆ ముగ్గురు బాలికలను వాహనంలోకి ఎక్కించుకున్నారు. బాలికలతో ఉన్న యువకులు అడ్డుకోవడానికి ప్రయత్నించగా, నిందితులు వారిని తీవ్రంగా కొట్టి అక్కడి నుంచి తరిమేశారు.అనంతరం వాహనంలో బాలికలను అటవీ ప్రాంతం వైపు తీసుకెళ్లారు. బాధితుల్లో ఒక బాలిక ప్రాధేయపడటంతో నిందితులు ఆమెను దారి మధ్యలోనే వదిలేశారు. మిగిలిన ఇద్దరు బాలికలను అడవిలోని ఓ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి, నలుగురు దుండగులు ఒకరి తర్వాత మరొకరు అత్యాచారానికి పాల్పడ్డారు. మరుసటి రోజు ఉదయం బాధితులు ఎలాగోలా ఇంటికి చేరుకుని, తమ కుటుంబ సభ్యులకు జరిగిన ఘోరాన్ని వివరించారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక



# మీనాక్షి మరో జబర్దస్త్ ఛాన్స్..?



సినీ పరిశ్రమలో ఏ హీరోయిన్ కు ఎంత క్రేజ్ వస్తుందో.. ఏ హీరోయిన్ ఎందుకు ఫేడవుట్ అవుతుందో చెప్పడం కష్టం. కొందరు టాలెంట్ తో మెప్పిస్తూ ప్రేక్షకుల మనసులు గెలుస్తుంటే.. మరికొందరు టాలెంట్ ఉన్నా కూడా అదృష్టం కలిసి రాక అలా వెనకపడుతుంటారు. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోయిన్స్ అంతా కూడా అందం అభినయం రెండిటిలో తమ టాలెంట్ చూపిస్తున్నారు. వారిలో కాస్త స్పెషల్ గా అనిపించిన వారికి వరుస అవకాశాలు వస్తున్నాయి. అలాంటి వారిలో ఒకరిగా పేరు తెచ్చుకుంది ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. సుశాంత్ నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన మీనాక్షి ఆ సినిమాతో ఆడియన్స్ ని అలరించింది. ఆ తర్వాత ఖిలాడి, హిట్ 2 సినిమాల్లో నటించింది. సూపర్ స్టార్ మహేష్ గుంటూరు కారంలో మహేష్ మరదలిగా మెప్పించింది మీనాక్షి. గుంటూరు కారంలో ఆమె చేసిన పాత్ర వల్ల ఆమె ఫ్యాన్స్ కాస్త నొచ్చుకున్నా ఆ సినిమాలో నటించడం వల్ల మెగాస్టార్ విశ్వంభరలో ఛాన్స్ అందుకుంది. చిరు నటిస్తున్న భారీ ప్రాజెక్ట్ విశ్వంభర సినిమాలో మీనాక్షి ఒక ఇంపార్టెంట్ రోల్ లో నటిస్తుండగా లేటేస్ట్ గా అమ్మడికి మరో లక్కీ ఛాన్స్ వచ్చిందని తెలుస్తుంది. విక్టరీ వెంకటేష్ అనీల్ రావిపుడి కాంబోలో రాబోతున్న సినిమాలో మొన్నటిదాకా త్రిష హీరోయిన్ గా నటిస్తుందని వార్తలు రాగా లేటెస్ట్ గా ఈ సినిమాలో మీనాక్షి చౌదరికి ఛాన్స్ ఇచ్చారని తెలుస్తుంది. ఒకప్పుడు హీరోయిన్స్ సీనియర్ స్టార్ సినిమాల్లో నటించడానికి కాస్త ఆలోచించారు కానీ ఇప్పుడు అలా కాకుండా వచ్చిన ప్రతి ఛాన్స్ చేస్తూ వస్తున్నారు. కింగ్ నాగార్జున నటించిన నా సామిరంగ సినిమాలో ఎలాగైతే ఆషిక రంగనాథ్ నటించి మెప్పించిందో ఇప్పుడు వెంకటేష్ సినిమాకు కూడా మీనాక్షి ఓకే చెప్పింది. అనీల్ రావిపుడి వెంకటేష్ సూపర్ హిట్ కాంబో హ్యాట్రిక్ సినిమాగా వస్తున్న ఈ ప్రాజెక్ట్ లో మీనాక్షి చౌదరి నటించడం ఆమె కెరీర్ కు మంచి బూస్టింగ్ ఇస్తుందని చెప్పొచ్చు. ఈ సినిమాతో పాటుగా మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మట్కా సినిమాలో కూడా మీనాక్షి చౌదరి హీరోయిన్ గా చేస్తుంది. వరుస భారీ సినిమాలతో మీనాక్షి కెరీర్ స్ట్రాంగ్ చేసుకుంటుందని చెప్పొచ్చు.

## గ్లామర్ డోస్ బాగా
# పెంచిన అర్జున్ రెడ్డి బ్యూటీ



అర్జున్ రెడ్డి చిత్రంతో హీరోయిన్ గా ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ షాలిని పాండే మొదటి సినిమా తోనే బ్లాక్ బస్టర్ సక్సెస్ ని దక్కించుకుంది. ఇలాంటి ప్రియురాలు కావాలని ప్రతి ఒక్క కుర్రాడు అనుకునే విధంగా ఆ సినిమాలో షాలిని పాండే నటించింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అంతగా ఆకట్టుకున్నా కూడా అదృష్టం సరిగా లేక పోవడంతో ముద్దుగుమ్మకు ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాలేదు. అర్జున్ రెడ్డి పాత్రలో నటించిన విజయ్ దేవరకొండ టాలీవుడ్ స్టార్ అవ్వగా.. ఆయన ప్రియురాలి పాత్రలో నటించిన షాలిని పాండే మాత్రం సక్సెస్ లు లేకపోవడంతో కొన్ని సినిమాలకే పరిమితం అయ్యింది.

ప్రస్తుతం తెలుగు తో పాటు ఇతర భాషల్లో చిన్నా చితకా సినిమాలు చేస్తున్న షాలిని పాండే మరో వైపు భారీ ఎత్తున సోషల్ మీడియాలో అందాల ఆరబోత చేస్తూ అందరిని సర్ ప్రైజ్ చేస్తోంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన అందాల ఆరబోత ఫొటోలు షాకింగ్ గా ఉన్నాయి.

మిర్రర్ ముందు నిల్చుని క్లీ వేజ్ షో చేస్తూ అందాల విందు చేస్తూ ఫొటోలకు ఫోజ్ ఇచ్చింది. ఈ మధ్య కాలంలో షాలిని పాండే అందాల ఆరబోత కామన్ అయ్యింది.తాజాగా ఈ ఫొటోలను చూస్తూ ఉంటే ఈ మధ్య కాలంలో అర్జున్ రెడ్డి బ్యూటీ అందాల ఆరబోత మరింత ఎక్కువ అయ్యిందనే టాక్ వినిపిస్తుంది.


## ఇన్నర్ లేకుండా ఓపెన్
# అయిన ముద్దుగుమ్మ



మోడల్ గా కెరీర్ ను ప్రారంభించి బుల్లి తెర ద్వారా నటిగా మంచి పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ షామా సికిందర్. ఈ అమ్మడు 1999 లో మాన్ సినిమా ద్వారా సినిమా రంగంలో అడుగు పెట్టింది. బుల్లి తెర మరియు వెండి తెరపై ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత కు ప్రేక్షకులు ఫుల్ వినోదాల విందును ఎంజాయ్ చేశారు.సినిమాలు చేసింది తక్కువే అయినా కూడా సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే ఫొటోలు మరియు వీడియోలు ఎప్పటికప్పుడు ఈమెను వార్తల్లో నిలుపుతున్నాయి అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి ఈ అమ్మడు షేర్ చేసిన ఫొటో షూట్ కనీసం చూపు తిప్పుకోనివ్వడం లేదు. పైగా నోరు కూడా అంత పెద్దగా చూసేలా ఉన్నాయి అనడంలో సందేహం లేదు.ఇన్నర్ లేకుండా ఓపెన్ గా క్లీ వేజ్ షో చేస్తూ ఈ అమ్మడు ఇచ్చిన ఫొటో షూట్ కు ఎంతటి వారు అయినా ఫిదా అవ్వాల్సిందే కదా. ఈ రేంజ్ లో అందాల విందు చేస్తున్న షామా సికిందర్ యొక్క అందాల ఆరబోతకు పాపం ఆశించిన స్థాయి లో సక్సెస్ లు దక్కలేదు.. అంతే కాకుండా రావాల్సిన గుర్తింపు రాలేదు అంటూ అభిమానులు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. సినిమాలు బుల్లి తెర పై సందడి చేసిన షామా సికిందర్ ఇంకా వెబ్ సిరీస్ లు మరియు మ్యూజిక్ ఆల్బమ్స్ తో కూడా అందాల విందుతో ఎంటర్ టైన్మెంట్ ను అందిస్తూ ఉంది. ఈ అమ్మడి యొక్క ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ తెగ షేర్ అవుతున్నాయి. ఈ ఫొటోలతో అయినా ఈ అమ్మడికి వరుసగా ఆఫర్లు రావాలని కొందరు కోరుకుంటున్నారు. మరి అది సాధ్యమా చూడాలి.

# ఇలియానా బిడ్డకు
# తండ్రి ఎవరంటూ ప్రశ్నల వర్షం!






ఇలియానా డిక్రూజ్ తన మొదటి బిడ్డను ఆశిస్తున్నట్లు సోషల్ మీడియాల్లో హింట్ ఇచ్చింది. హింట్ ఇచ్చిన వెంటనే దీని మీద సోషల్ మీడియా లో పెద్ద ట్రేండింగ్ టాపిక్ అయ్యింది . రక రకాల అవమానకర మెసేజ్ లు దర్శనం ఇచ్చాయి . అయితే తాను గర్భిణి అయితే ఇల్లీ అభిమానులు శ్రేయోభిలాషులు కామెంట్ల విభాగంలో ఓవైపు అభినందిస్తున్నా.. చాలా మంది బిడ్డ తండ్రి ఎవరు? అంటూ ప్రశ్నిస్తున్నారు.

మీకు వివాహమైందా? పుట్టబోయే బిడ్డకు తండ్రి ఎవరు? అని ఒక నెటిజన్ ప్రశ్నించగా.. ఫాదర్ కౌన్? అంటూ మరొకరు ప్రశ్నించారు. దయచేసి మీరు అన్ని వివరాలను పంచుకోగలరా? అంటూ ఇలియానాను అడిగారు. తాను తల్లి కావాలనుకున్నప్పుడు బిడ్డ తండ్రి ఎవరో దాచాల్సిన అవసరం ఏం ఉంది? అని మరికొందరు సందేహం వ్యక్తం చేసారు.ఇలియానా గతంలో విదేశీ ఫోటోగ్రాఫర్ ఆండ్రూ నీబోన్ తో రిలేషన్ షిప్ లో ఉంది. అతడితో బ్రేకప్ అయ్యి చాలా కాలమైంది. ఆ తర్వాత ఇటీవల కత్రిన-విక్కీ జంటతో పాటు బీచ్ వెకేషన్ లో కత్రిన కైఫ్ సోదరుడు సెబాస్టియన్ లారెన్ మిచెల్(45) తో ఇల్లీ బేబి జంటగా ప్రత్యక్షమవ్వడంతో ఆ ఇద్దరి నడుమా ఏదో జరుగుతోందంటూ పుకార్లు షికార్ చేసాయి. ఈ జంట ముంబైలో ఓ అపార్ట్ మెంట్ లో సహజీవనం చేస్తున్నారని కూడా కథనాలు వచ్చాయి. అయితే ఇప్పుడు బిడ్డ తండ్రి ఎవరు? అన్నది సస్పెన్స్ గా మారింది. బహుశా సరోగసీలో బిడ్డను కంటోందా? అన్న సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అయినా ఇంకా ఎందుకని ఇలియానా దాస్తోంది? ఆ రహస్యాన్ని ఓపెనయ్యేదెపుడు? అంటూ ఉత్కంఠ నెలకొంది.

నిజానికి ఇటీవలి కాలంలో సెలబ్రిటీల్లో ప్రతిదీ దాపరికంగా మారింది. సెన్సిటివ్ మ్యాటర్స్ ని కూడా పబ్లిసిటీ స్టంట్ కోసం ఉపయోగించుకోవడం .. అభిమానుల్లో ప్రజల్లో స్పెక్యులేషన్ పెరిగేందుకు క్వశ్చన్ మార్క్ ని రెయిజ్ చేయడం చూస్తున్నదే. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితంలో ఏం జరుగుతోందో తెలుసుకోవాలన్న ఆత్రుత ప్రజల్లో ఉంటుంది కాబట్టి దానిని ఏదైనా ప్రొడక్ట్ ప్రచారం కోసం కూడా తెలివిగా ఉపయోగించుకోవడం చూస్తున్నాం. గతంలో మలైకా అరోరా.. పాయల్ ఘోష్ .. సానియా మీర్జా తదితరులు ఇదే తరహాలో రియాలిటీ షో కోసం గిమ్మిక్కులను ఫాలో కావడంతో తీవ్ర విమర్శల్ని ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఇలియానా కూడా అలాంటి లాజిక్ నే అనుసరిస్తోందా? అన్న సందేహం నెలకొంది.

మెడలో మామా అంటూ పెండెంట్ లాకెట్ ప్రదర్శన.. అడ్వెంచర్ బిగిన్స్ అంటూ హింట్ ఇవ్వడం ఇదంతా చూస్తుంటే ఇలియానా ఏదైనా రియాలిటీ షో చేస్తోందా?

లేకపోతే సింగిల్ పేరెంట్ గా తన బిడ్డను పరిచయం చేయాలనుకుంటోందా? లేక సరోగసీ(అద్దె గర్భం)లో బిడ్డను కంటున్నానని ప్రకటించి సస్పెన్స్ కి తెర దించుతుందా? ఏదో ఒక నిజం బయటపడే వరకూ వేచి చూడాల్సిందే. కెరీర్ అంతంతమాత్రంగానే ఉన్న ఇలాంటి సమయంలో ఇలియానా ఈ ట్విస్టులేమిటో.. ఇంతకీ ఎలాంటి మ్యాజికల్ ప్రకటన చేయబోతోందో వేచి చూడాలి.

# పొట్టి డ్రెస్సులో బుట్టబొమ్మ పరువాలు.. స్టన్నింగ్

గోపికమ్మా చాలును లేమ్మా ఈ నిదురా.. అంటూ గోపిక వేశంతో అందర్నీ ఆశ్చర్య పరిచి బుట్టబొమ్మా.. బుట్టబొమ్మ డ్యాన్స్ తో టాలీవుడ్ ను ఓ ఊపు ఊపిన పూజా హెగ్దే గురించి తెలుగు సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్క్ అనే తమిళ సినిమాతో 2012లో సినీ రంగంలో అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ... ఒక లైలా కోసం చిత్రం ద్వారా టాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చింది.

ఆ తర్వాత ముకుంద డీజే రంగస్థలం అరవింద సమేత మహర్షి అల వైకుంఠపురంలో వంటి బ్లాక్ బస్టర్ హిట్టు చిత్రాల్లో నటించి తన టాలెంట్ ప్రూవ్ చేసుకుంది. అతి తక్కువ కాలంలోనే తన అందం అభినయంతో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. ఓ వైపు సినిమాలు చేస్తూ బిజీగా ఉంటూనే మరోవైపు సోషల్ మీడియాల ద్వారా తన అభిమానులకు టచ్ లో ఉంటుంది. తాజాగా ఈ పొడుగు కాళ్ల సుందరి ఇన్ స్టా వేధికగా కొన్ని ఫొటోలను షేర్ చేసింది.

అందులో రెడ్ కలర్ పొట్టి డ్రెస్సులో అదిరిపోయింది. అందాలన్నీ ఆబోస్తూనే కుర్రకారు గుండెల్లో హీటు పుట్టిస్తోంది. ఎద అందాలు క్లీవేజ్ తో పాటు నడుము ఒంపుసొంపులు థైస్ అందాలను చాలా క్లియర్ గా చూపిస్తోంది.

హెయిర్ లీవ్ చేసి స్పెక్స్ చేత పట్టుకొని.. దాని కొన కొరుకుతూ చాలా స్టైలిష్ గా కూర్చుంది. అలాగే డ్రెస్సుకు మ్యాచింగ్ రెడ్ కలర్ పెన్సిల్ హిల్స్ వేసుకొని అందాలను ఆరబోస్తోంది.

పడుకొని కూర్చొని సోఫాపై నిల్ డౌన్ చేస్తూ రెచ్చిపోయింది. అసలే అందగత్తె.. ఆపై రెడ్ డ్రెస్సు... విపరీతమైన అందాల ఆరబోత... అబ్బో ఈ ఫొటోలో అమ్మడి అందం గురించి వర్ణించాలంటే కవులు దిగిరావాల్సిందే అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. నీ అందాన్ని తట్టుకోలేక పోతున్నామని హాట్ నెస్ ఓవర్ లోడెడ్ క్యూట్ బ్యూటీ అంటూ చెప్పుకొస్తున్నారు.

థైస్ అందాలతో పాటు ఎద అందాలు అదిరాయి అంటూ మరికొంత మంది కామెంట్ల రూపంలో తమ మనసులోని భావాలను వెల్లడిస్తున్నారు. ఈ డ్రెస్సులో పూజ అందాలు అన్నీ కనిపిస్తుండగా... ఒక్కొక్కరు ఒక్కో విధంగా కామెంట్లు చేస్తున్నారు. మీరూ ఓ లుక్కేసేయండి ఈ పొడుగు కాళ్ల సుందరిపై.



PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
శనివారం 11 అక్టోబర్2025

# అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

అక్రమ ఇసుక రవాణా ప్రయత్నం - ట్రాక్టర్లు పట్టివేత - కేసు నమోదు

బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : రమాకాంత్





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, మాన్వాడ గ్రామ ఇసుక రీచ్ లో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ
మంగా ఇసుకను రవాణా చేసేందుకు ప్రయత్నించిన ఐదు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసినట్టు బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రమాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




కాప్రా(ప్రశ్నన్యూస్)వ్యక్తిగత ప్రమాద బీమా బాండ్ల పంపిణీ కార్యక్రమంలో జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టీఎస్ఐఐసి కాలనీలోని కాప్రా ప్రెస్ క్లబ్ కార్యాలయంలో చేపట్టిన వ్యక్తిగత ప్రమాద బీమా బాండ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. వార్త సేకరణలో పాత్రికేయులు తమ ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా బాధ్యతలు నిర్వహిస్తూ సమాజానికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నారన్నారు. అయితే విలువలతో పనిచేసిన జర్నలిస్టులకు ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు అన్యాయాన్ని ఎదిరించి పేద ప్రజలకు అండగా ఉండాలని ఆయన సూచించారు. కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులకు వ్యక్తిగత ప్రమాద బీమాను చేయించిన స్థానిక నాయకుడు, పాండాల శివకుమార్ గౌడ్ ను, అలాగే జర్నలిస్టుల సంక్షేమ నిధి కి సహకారాన్ని అందజేసిన మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, స్థానిక నాయకులు రాఘవరెడ్డి, వంజరి ప్రవీణ్ కరిపే, సంఘ సేవకులు బండే గౌడ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు ఎమ్మెల్యే బండారి చేతుల మీదుగా బాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మోతే వెంకటరెడ్డి, మల్కయ్య, పాంజాల శ్రీనివాస్ గౌడ్ , కేసి మోహన్, సత్యనారాయణ, సహదేవ చారి, జ్యోతిర్మయ చారి, చంద్రమౌళి, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష , కార్యదర్శి ఉల్లోజు శ్రీనివాస్, వేముల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, కోశాధికారి రుద్రగోని నర్సింగ్ గౌడ్, ఉపాధ్యక్షులు ఆదిమూలం శ్రీనివాస్,ఆకారపు నటరాజ్, అక్బర్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు శనిగరం అశోక్, జర్నలిస్టులు సాంబశివ, బసంత్ రెడ్డి, బాల్రెడ్డి, బాల్రాజ్ గౌడ్, సీర శ్రీనివాస్, పవన్ , ప్రశాంత్, ప్రభాకర్ రెడ్డి, చుక్క రమేష్, దాచారం రమేష్, నోముల రమేష్ యాదవ్, సత్యనారాయణ, మైసయ్య , దాసారం శ్రీనివాస్,జి రాము పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం: హనుమంతరావు



అంబర్ పేట (ప్రశ్న న్యూస్)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం తధ్యమని మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ శుక్రవారం హనుమంత రావును ఆయన నివాసంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ నవీన్ యాదవ్ యువకుడు మంచి పేరు ఉన్న నాయకుడని తెలిపారు. గతంలో ఎంఐఎం పార్టీ నుంచి పోటీ చేసి రెండవ స్థానంలో నిలిచారని వివరించారు.అధిష్టానానికి మూడు పేర్లను పరిశీలకు పంపిస్తే బిసి నాయకుడు నవీన్ యాదవ్ పేరును ఖరారు చేసిందని తెలిపారు.జూబ్లీహిల్స్ లో తాను స్వయంగా ప్రచారంలో పాల్గొంటానని వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆర్. లక్ష్మణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు నారాయణస్వామి, దిడ్డి రాంబాబు, పులి జగన్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్, శ్రీమంత్ గిరి,గడ్డం శ్రీధర్ , రామ్మోహన్,
శశి గౌడ్, రోహిన్ , జహంగీర్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లకు ఒకరోజు వేతనాన్ని కోత విధించడాన్ని నిరసిస్తూ ధర్నా

పై అధికారులు ఆదేశ అనుసారం అంగన్వాడి టీచర్ల పోత వేతనాలలో కోత .

మంథని సిడిపిఓ పుష్పలత





మంథని ( ప్రశ్న న్యూస్ )మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు లో అంగన్వాడి టీచర్లకు సెప్టెంబర్ నెల వేతనంలో ఒకరోజు వేతనాన్ని అధికారులు కోత విధించారు .అదే విధంగా అంగన్వాడి టీచర్లకు పెండింగ్ లో ఉన్న గ్యాస్, సెంటర్ అద్దెలు, కూరగాయల బిల్లులు వెంటనే చెల్లించాలని ఈరోజు మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసు ముందు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.జ్యోతి మాట్లాడుతూ.. డ్యూటీ చేసినప్పటికీ అంగన్వాడి టీచర్లకు వేతనం కట్ చేయడం అన్యాయమని ఉద్దేశపూర్వకంగా ప్రాజెక్టు అధికారిని వేతనాలు కట్ చేసిందని అన్నారు.అంగన్వాడి టీచర్లకు నెలలు తరబడి గ్యాస్ బిల్లులు కూరగాయల బిల్లులు సెంటర్ అద్దెలు పెండింగ్లో ఉంటున్నాయని దీనితో సొంత ఖర్చులు పెట్టుకొని అంగన్వాడి కేంద్రాన్ని నడపాల్సిన పరిస్థితి వస్తుందని ఖాళీగా ఉన్న టీచర్లు ఆయాల పోస్టులు భర్తీ గాక పని ఒత్తిడి అంగన్వాడి ఉద్యోగులపై ఉంటుందని అన్నారు ప్రాజెక్టు సి డిపి ఓ గారు అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పట్ల పట్ల వ్యవహరించే తీరును మార్చుకోవాలని అన్నారు.. కోత విధించిన వేతనం చెల్లించకుంటే పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు... నాయకులు వనజారాణి, శ్యామల ,శోభ, సుగుణ ,చంటమ్మ కృష్ణకుమారి శారద,బి.గణేష్, సందీప్ ,రవి నాలుగు మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు..

# మేడ్చల్ ప్రజల మంచినీటి కష్టాలు తీరేది ఎప్పుడు.? పాతూరి సుధాకర్ రెడ్డి



మేడ్చల్ (ప్రశ్న న్యూస్)శామీర్ పేట్ ఘనపూర్ పంపు హౌస్ జనవరి 2025 నుండి ఇప్పటి కీ భగీరథ నీటి విడుదల సగానికి సగం వరకు తగ్గింది అని అంటున్న మేడ్చల్ మున్సిపల్ అధికారులు. కారణం ఏదైనా మేడ్చల్ మున్సిపల్ పరిధిలోనీ లక్షా మంది ప్రజలు మంచి నీటి కొరకు నానా ఇబ్బందులు పడుతున్న పేద మధ్య తరగతి ప్రజలు పడుతున్నారు. ఇప్పటికే అనేక సార్లు బీజేపీ నాయకులం మేడ్చల్ మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు వినతిపత్రలు విజ్ఞప్తులు చెయ్యడం జరిగింది. నీటి సమస్య పరిష్కారనికి చొరవ శ్రద్ధ చూపకపోవడం మేడ్చల్ నియోజకవర్గం స్థానిక అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల వైఫల్యమే నేటి నీటి కటకటకు ఏర్దడికి కారణం. గతంలో మాదిరిగా భగీరథ నీటిని ఘన్ పూర్ పంపు హౌస్ నుండి మేడ్చల్ పంపు హౌస్ కు పునరుద్దరణ చెయ్యాలని జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వనికి మేడ్చల్ ప్రజల తరపున విజ్ఞప్తి చేస్తున్నాం. మేడ్చల్ నగర రాజకీయ సామజిక సంఘాలు వచ్చే సోమవారం చలో కలెక్టర్ నిర్వహించే ప్రజా దర్బార్, ఘనపూర్ భగీరథ పంపు హౌస్ అధికారుల ఘోరావ్ కార్యక్రమం నిర్వహించలని పిలుపు నిస్తున్నాం అన్నారు.

# రాష్ట్ర నాయకత్వంపై అంజన్ తిరుగుబాటు

నన్ను తొక్కితే.. నేను ఎక్కుతా.. అంటూ వార్నింగ్

-కాంగ్రెస్ నాయకత్వంపై అంజన్ కుమార్ ఫైర్
-కాంగ్రెస్ లో ప్రజాదరణ లేని నాయకులదే హల్చల్
-గ్రేటర్ హైదరాబాదులో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా పొందలేని వైనం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీలో డమ్మీ నాయకులదే హల్చల్ ఉంటుంది. రాష్ట్ర నాయకత్వం పై అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు లేనివాళ్ళ వార్నింగ్ లు ఇవ్వడం సదా మామూలుగా మారింది. 10 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని అధికారంలోనికి తీసుకురావడానికి ఒక్క నాయకుని చరిష్మా సరిపోలేదు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల కోసం మాత్రం అందరూ హై కమాండ్ ను ఎదిరించే వాళ్లే. వీళ్ళతో ఒరిగింది ఏముందో లేదో హై కమాండ్ కె తెలియాలి.
జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీలో తీవ్ర కలకలం రేపింది. టికెట్ కేటాయింపు వ్యవహారంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ తీవ్ర అసంతృప్తితో భగ్గుమన్నారు. ఆయన అలకబూనడంతో పార్టీ నాయకత్వం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్‌తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్వయంగా ఆయన నివాసానికి వెళ్లి బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ యాదవ్ పార్టీ నాయకుల ఎదుట తన ఆవేదనను, ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. 40 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తున్న తనను కనీసం సంప్రదించకుండా అభ్యర్థిని ఎలా ఖరారు చేస్తారని నిలదీశారు. ఇది తనను ఘోరంగా అవమానించడమేనని ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు మాత్రమే స్థానిక, స్థానికేతర అంశం ఎందుకు తెరపైకి వచ్చిందని ప్రశ్నించారు. గతంలో కామారెడ్డి, మల్కాజ్‌గిరిలో పోటీ చేసినప్పుడు ఈ విషయం గుర్తుకు రాలేదా? అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి పరోక్షంగా చురకలు అంటించారు. కష్టకాలంలో కూడా పార్టీని అంటిపెట్టుకుని పనిచేశానని, అయిన తనకు తగిన గౌరవం దక్కలేదని అంజన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. “వాళ్లు మమ్మల్ని తొక్కుకుంటూ పోతే, మేం ఎక్కుకుంటూ పోతాం” అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనకు టికెట్ రాకుండా అడ్డుపడింది ఎవరో త్వరలోనే బయటపెడతానని అన్నారు. కనీసం నియోజకవర్గ కమిటీలో కూడా తనకు స్థానం కల్పించలేదని వాపోయారు. తన మద్దతుదారులు, కార్యకర్తలతో సమావేశమైన తర్వాత తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని ఆయన స్పష్టం చేశారు.

# క్రిప్టో కరెన్సీ ముఠా అరెస్టు : ఎస్పీ అశోక్ కుమార్

-మెటా ఫండ్ ప్రో కేసులో నిందితుల అరెస్ట్

-20 లక్షల రూపాయలు వసూలు మోసం




జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా క్రిప్టో కరెన్సీ ముఠా నిందితులు మెటా ఫండ్ ప్రో అనే యాప్ ను క్రియేట్ చేసి ఒక లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే మూడు లక్షల రూపాయలు వస్తాయని, అదేవిదంగా ఎక్కువ మందిని జాయిన్ చేపిస్తే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు, విధేశీ యాత్రలు ఉచితంగా చేయవచ్చు అని గొలుసుకట్టు వ్యాపారం పేరుతో జగిత్యాలకు చెందిన కస్తూరి రాకేష్ కుమార్ అమాయక ప్రజల నుండి డబ్బులు వసూల్ చేసినారు. ఇట్టి డబ్బులను క్రిప్టో కరెన్సీలో ఇన్వెస్ట్ చేసి పెద్ద మొత్తం లో లాభాలను ఆశించవచ్చు అని కస్తూరి రాకేష్ కుమార్ కొడిమ్యాలకు చెందిన సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, వీరబత్తిని రాజులతో కలిసి మూకుమ్మడిగా కు చెందిన ముగ్గురు వద్ద నుండి సుమారు 20 లక్షల రూపాయలు వసూలు చేసి వారికి మూడింతల లాభం వస్తుందని, గోవా, సింగపూర్, దుబాయ్ వంటి దేశాలకు ఉచితంగా టూర్ పంపిస్తామని ఆశ చూపి ఎటువంటి డబ్బులు వారికి ఇవ్వకుండ మోసం చేసినారు, మెటా ఫండ్ ప్రో అనే యాప్ ని కూడ క్లోజ్ చేయగా, పెట్టుబడి పెట్టిన అనేక మంది బాధితులు నష్టపోయినారు. ఇందుకు గాను కొడిమ్యాలకు చెందిన బాధితురాలు పిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు 318(4), 316(2), ఆర్/డబ్ల్యూ 3(5) బిఎన్ఎస్, తెలంగాణ ఆర్థిక సంస్థల డిపాజిట్ల రక్షణ చట్టం-1999లోని సెక్షన్ 5 మరియు ప్రైజ్ చిట్స్ %డ% మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (నిషేధం) చట్టం-1978లోని సెక్షన్ 3 %డ% 4 ప్రకారం కేసు నమోదు చేసి ఏ-2 తిరుపతిరెడ్డి, ఏ-3 రాజులను 2025 అక్టోబర్ 8వ తేదీ న అరెస్ట్ చేసి కోర్ట్ కు పంపించనైనది అని, ఇన్వెస్టిగేషన్ లో భాగంగా ఏ-1 రాకేష్ కుమార్ ను శుక్రవారం రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు.
ఈ సమావేశంలో డిఎస్పి రఘు చందర్, మల్యాల సి.ఐ రవి, కొడిమ్యాల ఎస్సై సందీప్ పాల్గొన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
శనివారం 11 అక్టోబర్ 2025


# కబ్జాకు సహకరిస్తుంది అధికారులేనా.?

**-అక్రమ మార్గంలో అనుమతులు ఇచ్చింది జోనల్ అధికారులే: కృష్ణారెడ్డి**

**-చర్యలు తీసుకోవడంలో ఎందుకింత నిర్లక్ష్యం**

**-షోకాస్ నోటీసు ఇచ్చి ఎందుకు రీవోక్ చేయడం లేదు**

**-జోనల్ కమిషనర్ ను కలవాలంటే ప్రజలు అష్ట కష్టాలు పడాల్సిందేనా**





నాచారం (ప్రశ్న న్యూస్)ఉప్పల్ నియోజకవర్గం లోని నాచారం డివిజన్ లో వెస్లీ స్కూల్ వద్ద అన్నపూర్ణ కాలనీ సర్వే నంబర్ 106, 107 లో వెంచర్ చేసే సమయంలో ప్రజల సౌకర్యాల కోసం వదిలిన దాదాపు 720 గజాల ఖాళీ స్థలంలో నకిలీ పత్రాలు సృష్టించి అక్రమ మార్గంలో అనుమతులు తీసుకువచ్చి అపార్ట్మెంట్ నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వివాదం బిల్డర్ కు బస్తీ వాసులకు మధ్య జోరుగా సాగుతుంది. గతంలో ఈ ఖాళీ స్థలాన్ని చదును చేసే సమయంలో బస్తీ వాసులు అడ్డుకొని రెవిన్యూ అధికారులకు, జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేశారు. దానిని పూర్తిగా పరిశీలించిన అధికారులు పనులు ఆపివేసి నిర్మించిన గోడలను సైతం కూల్చి వేశారు. జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ అధికారులు అవినీతికి పాల్పడి అక్రమ మార్గంలో అనుమతులు ఇచ్చారని స్థానికుల అనుమానాలు నిజమైనాయి. అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత వాటిని రీవోక్ చేయడానికి షో కాజ్ నోటీసులు సైతం అందించారు. నాచారం పారిశ్రామిక బఫర్ జోన్ పరిధిలోకి వస్తుందని గతంలో అధికారులు దానిని పూర్తిస్థాయిలో పరిశీలించక నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. అయితే ఈ స్థలమును ఓపెన్ ల్యాండ్ గా చూపించడంతో దానిని పార్కుగా చేయాలని ప్రతి వెంచర్ లో పార్క్, కమ్యూనిటీ హాల్ లేదా ఇతర అవసరాల కోసం ఖాళీ స్థలం వదిలి పెట్టేవారు గ్రామపంచాయతీ లేఅవుట్లలో. దానిని తరువాత వెంచర్ చేసిన వ్యక్తులు ప్లాట్లుగా చేసి అమ్మేసి సొమ్ము చేసుకున్నారు. ఇలా గ్రామపంచాయతీ లేఅవుట్ ముసుగులో భారీగా అవినీతి అక్రమాలు జరిగాయన్నది బహిర్గత రహస్యమే. ప్రస్తుతం అయితే అధికారులు లంచాలు తీసుకొని వెంటనే రీవోక్ చేయకుండా కాలక్షేపం చేస్తూ అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి కోర్టు స్టే తీసుకొచ్చుకోవడానికి సమయం కేటాయించారని దీని వెనుక భారీగా అవినీతి జరిగిందని స్థానికులు కృష్ణారెడ్డి ఆరోపించారు. జోనల్ సిపి నిర్లక్ష్యం వహిస్తున్నారని కోర్టు స్టే ఉన్న కూడా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ అనుమతులను రద్దు చేయకుండా ఎందుకింత నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంలో స్థానిక కార్పొరేటర్, ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయంటూ నియోజకవర్గం లో పూర్తిగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఈ ఆరోపణలను ఇప్పటివరకు కార్పొరేటర్ కానీ ఎమ్మెల్యే కానీ ఖండించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇదే అదనుగా ప్రతిపక్ష నాయకులు ప్రజా ప్రతినిధులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని దీనిపైన పూర్తి విచారణకు ఎందుకు లిఖితపూర్వకంగా రెవిన్యూ, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ అధికారులకు వినతి పత్రాలు రాయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఉప్పల్ నియోజకవర్గం లో పార్కు స్థలాలు భారీగా కొంతమంది కబ్జా చేశారని వాటికి స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు సైతం సహకరించారని గతంలో ఉన్న గ్రామపంచాయతీ లేఅవుట్లను మార్చి మరి అక్రమాలకు పాల్పడినట్లు స్థానికులు పేర్కొన్నారు. కొంతమంది నాయకులకు ఇదే పనిగా ఎక్కడ పార్కులు కనిపిస్తే వాటిపై తప్పుడు పత్రాలు సృష్టించి పార్కులను కబ్జా చేసి అధికారులకు లంచాలు ఎరాచూపి అక్రమ మార్గంలో అనుమతులు తీసుకు వస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల లంచాల దాహానికి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చాలా పార్కులు, ప్రభుత్వ స్థలాలు చివరికి ప్రభుత్వ మూత్రశాలలు సైతం కనుమరుగు అయ్యాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా నాచారం డివిజన్ లో జరుగుతున్న ఈ వ్యవహారంపై ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# న్యాయవాది పై నయా అటాక్,నవాబు వారసులపై దాడులు

**గోల్డ్ (ఓల్డ్) బోయిన్ పల్లిలో భూ ఖనిజాలు ఎక్కువే**

**సర్వే నెంబర్ 1 చుట్టూ క్రైం వివాదాలే**

**" సి ఎస్ 14 స్థిరాస్తులపై నగరం చుట్టూ గొడవలు**

**సర్వేనెంబర్1లో వారసులపై కుట్ర.?**

**గతంలో ఓల్డ్ బోయిన్ పల్లిలో కాల్పుల మోత**

**నిన్న భౌతికదాడులు,ఇక మిగిలేది హత్యలేనా.?**





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కూకట్పల్లి నియోజకవర్గం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో ఉన్న సర్వే నెంబర్ ఒకటిలో నిత్యం చోటు చేసుకుంటున్న భూ వివాదాలు.ఈ నేపథ్యంలో అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో న్యాయవాది పై కొంతమంది దుండగులు విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు.హస్మత్ పెట్ సర్వే నెంబరు 1 వద్ద ఛత్రిగడ్డ స్థలంలో ఘటన చోటు చేసుకుంది.ఈ ఘటనతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.గుర్తు తెలియని దుండగులు,కొందరు మహిళలు పరుగులు పెట్టిస్తూ విచక్షణ రహితంగా దాడి చేశారు.తన పేరిట ఉన్న స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారన్న సమాచారంతో అడిగేందుకు వెళ్లిన (నిజాం నవాబు వారసుడు)అడ్వకేట్ మొయిజుద్దిన్ ఖాన్ ను లక్ష్యంగా చేసుకొని దుర్భాషలాడుతూ ఆయనపై పదుల సంఖ్యలో చేయి చేసుకున్నారు.

ఈ ఘర్షణలో అడ్వకేట్ మొయిజుద్దిన్ ఖాన్ కు గాయాలు కాగా,అతని వాహనాన్ని సైతం లక్ష్యంగా చేసుకొని గ్రానైట్ రాయితో కారు అద్దాలు ధ్వంసం చేశారు.ఈ ఘటనతో ఒక్కసారిగా భయాందోళనకు గురైన మొయిజుద్దిన్ ఖాన్ అల్వాల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మొయిజుద్దిన్ మాట్లాడుతూ తన స్థలాన్ని కబ్జా చేసి గుండాలతో దాడి చేయించారని ఆరోపించారు.భూ యాజమాన్య హక్కులు తమకే ఉన్నాయని, న్యాయస్థానాల నుండి తమకే అనుకూల తీర్పు(కోర్టు ఆర్డర్)ఉన్నపటికీ కొంతమంది వ్యక్తులు రాజకీయ ప్రోత్బలం ఉండడంతో పలువురు మోహరించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.గతంలోనూ భూ వివాదంలో కాల్పుల దాడులు జరిగాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో తనకు ప్రాణహాని ఉందని తెలిపారు.కోర్టు యాజమాన్య హక్కులన్నీ ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు భద్రతాపరమైన అంశాల నేపథ్యంలో పోలీసులు తమకు సహకరించట్లేదని ఆరోపించారు.న్యాయవాద వృత్తిలో ఉన్న తనపైనే మహిళలు,గుండాలతో దాడులు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు.న్యాయవ్యవస్థ,పోలీసులు,అధికారులు ఇలాంటి వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తంచేశారు. ఓల్డ్ బోయిన్పల్లి సర్వే నంబర్ 1 లో శుక్రవారం ఉదయం నవాబుల జాగాలో జాదుగాల్ల లొల్లి అసలు ఓల్డా,గోల్డా, ఎం జరుగుతుంది.శుక్రవారం ఉదయం సర్వే నెంబర్ 1 లో నవాబుల జాగాలో అక్రమార్కుల ప్రవేశించారని సమాచారంతో సదరు లాయర్ అయినా నవాబు కుటుంబానికి చెందిన మహమ్మద్ మోజుద్దీన్ ఉద్దీన్ వ్యక్తి పై కొందరు గుండాలు, రౌడీలు,మహిళలు ముకుమ్మడిగా దాడి చేసి, కారు అద్దాలు ధ్వంసం చేయడంతో పాటు లాయర్ పై పిడి గుద్దులు బండరాయితో కారు ఆద్దాలను ధ్వంసం చేయడం జరిగింది.దీంతో ఒక్కసారిగా షాకు గురైనారు.నవాబుకుటుంబానికి చెందిన లాయరు అవాక్కయ్యారు.ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితిలో ఆ వ్యక్తి పరుగులు తీయడంతో ఆయన వెనుకనే పదుల సంఖ్యలో రౌడీ మూకలు,బలంగా ఉన్న వ్యక్తులు ఆయన పైన దాడి చేయడం జరిగింది.ఆయన తేరుకుని కాస్త ముందుకు వెళ్లి 100 కి ఫోన్ చేసి సమాచారం తెలియజేశారు.అలాగే యుద్ధ ప్రాతిపదికన ఆయనకు చెందిన వ్యక్తులతో అల్వాల్ పోలీస్ స్టేషన్కు చేరుకొని తన పైన జరిగిన దాడిని వివరిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధితుడు మాట్లాడుతూనిజాం నవాబుకు చెందిన వారసులుగా మహమ్మద్ మోజుద్దీన్ పరిచయం చేసుకుంటూ గత రెండు దశాబ్దాలుగా జరీనా బేగం హుస్సేన్ కు చెందిన సి ఎస్ 14 చెందిన స్థిరాస్తులలో సంబంధించిన శాఖ అధికారులకు వందలసార్లు లేఖల ద్వారా తెలియజేసిన ఫలితం శూన్యంగా ఉండడంతో చేసేదేమీ లేక న్యాయస్థానాన్ని ఆశ్రయించి గత కొన్ని ఏళ్లక్రితం ఆమె మరణించడంతో, ఆమె కుమారుడు మహమ్మద్ మోజునుద్దీన్ ఖాన్ వారికి చెందిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా అవసరమైతే ఈ భూములు పేదలు, నిరుపేదలకి పంచడానికి సిద్ధమే కానీ సెంటు భూమి కూడా దొంగలపాలు కాకుండా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పేదలకు పంపిణీ చేస్తాను కానీ భూభాకాసురులకు ఇచ్చేది లేదంటూ కన్నీటి పర్యంతమయ్యారు.అలాగే 145 పీఆర్పిసి ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ స్థలాన్ని కస్టడీలోకి తీసుకోవాలని భావోద్వేగానికి గురయ్యారు. సదరు గోల్డ్ స్టోన్ ప్రసాద్ అనే వ్యక్తి తమ చిరాస్తుల విషయంలో న్యాయస్థానాన్ని కూడా తప్పుదోవ పట్టిస్తూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు పై అధికారులు,పాలకులు తీసుకోకుండా ఇలాంటి చర్యలు తీసుకోకుండా అలాంటి వారికి కొమ్మకాయడం విడ్డూరంగా ఉందని ఆయన సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మక్కల సత్యనారాయణ,బాలరాజ్, సునీల్ కుమారి, శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోర్టులు, ఎయిర్ పోర్టులతోనే రాష్ట్రం ఆర్థికాభివృద్ధి

## -నెల్లూరు జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు



అమరావతి (ప్రశ్న న్యూస్) పోర్టులు, విమానాశ్రయాల ఏర్పాటుతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని, ఈ ప్రగతిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషించనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆర్థిక ప్రగతితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం నెల్లూరు జిల్లా, వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర గ్రూప్ చేపట్టిన పలు ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఇథనాల్ ప్లాంట్, నంద గోకులం లైఫ్ స్కూల్, సేవ్ ద బుల్, పవర్ ఆఫ్ బుల్ ప్రాజెక్టులను సీఎం ప్రారంభించి, పరిశీలించారు. నంద గోకులం లైఫ్ స్కూల్ విద్యార్థులతో చంద్రబాబు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ "నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు, కీలక పరిశ్రమలు వచ్చాయి. కృష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులు జిల్లా అభివృద్ధికి కీలకంగా మారతాయి. దగదర్తి విమానాశ్రయం త్వరలోనే వస్తుంది. బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ, క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ కూడా రాబోతున్నాయి. రాష్ట్ర ప్రగతిలో రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషిస్తోంది. ఇదే సమయంలో జిల్లాలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం లేదు. సోమశిల, కండలేరు లాంటి మంచి ప్రాజెక్టులు నెల్లూరు జిల్లాలో ఉన్నాయి. 150 టీఎంసీల నీళ్లు ఈ రెండు ప్రాజెక్టుల్లో ఉంటాయి. భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉంచుతాం" అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలి... పర్యావరణం బాగుండాలి**

"ఏ ప్రాజెక్టులు చేపట్టినా, రాష్ట్రానికి ఆర్థికంగా ఉపయోగపడడంతో పాటు పర్యావరణ హితంగా ఉండాలి. ఈ దిశగానే విశ్వసముద్ర మూడు ప్రాజెక్టులు చేపట్టింది. 24 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఎథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తోంది. దీని కోసం 15 వేల టన్నులకు పైగా పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు చేస్తోంది. దీని వల్ల రైతులకు మేలు జరుగుతుంది. రైతుల సంక్షేమంతో పాటు ఇథనాల్ తయారు చేస్తూ విశ్వసముద్ర యాజమాన్యం దేశ ప్రగతికి తోడ్పడుతోంది. అలాగే పశు సంపదను కాపాడేందుకు కొత్త ప్రయోగం చేయటం అభినందనీయం. వివిధ ప్రాంతాల నుంచి తెచ్చిన గోవులను సంరక్షిస్తున్నారు. ఒంగోలు జాతి పశువులను సంరంక్షిచడంపై ప్రత్యేకంగా గోశాల ఏర్పాటు చేయడమే కాకుండా శాస్త్రీయ పద్ధతుల్లో పునరుత్పత్తికి చింతా శశిధర్ ఫౌండేషన్ పని చేస్తోంది. 'పవర్ ఆఫ్ బుల్' అనే విధానంలో విద్యుత్పత్తి చేపట్టడం వినూత్న ప్రక్రియ. ఈ విధానం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో 5 కిలోవాట్లను ఇన్ హౌస్ అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ఇక నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్యను అందిస్తున్నారు. సమాజానికి తిరిగి ఇవ్వటం అనే విధానంలో భాగమే పీ4. డబ్బులు ఇవ్వటం ఒక్కటే కాదు చేయూత ఇవ్వడమనేది పీ4 విధానంలో ముఖ్యమైన అంశం" అని చంద్రబాబు వివరించారు.

**భవిష్యత్తులో భారీ పెట్టుబడులు**

"విశాఖకు ఇప్పటికే భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నాం. రూ.88 వేల కోట్లతో ఓ దేశచరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడిగా విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కు ఆల్గారిథమ్స్ కూడా రాసేలా మన పిల్లలు సిద్ధం అవుతున్నారు. 2047కి భారత్ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. ఏపీ దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉంటుంది" అని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు హాజరయ్యారు.

# నేను హల్చల్ చేయలేదు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి మాట్లాడుతూనిన్న శ్రీకాళహస్తిలోని తొట్టంబేడు కార్యాలయం వద్ద ఐసిడిఎస్ కార్యాలయం వద్ద జరిగిన 8వ రాష్ట్రీయ పోషణ్ మహాసభలో పాల్గొనడానికి వెళ్లిన తనను అటవీ శాఖ అధికారి ఆహ్వానించడంతో అతని కార్యాలయం వద్దకు వెళ్లానని, అయితే ఓ ప్రముఖ పత్రికలో తాను అటవీ శాఖ కార్యాలయం నందు హల్చల్ చేసి ఓ గ్రామానికి చెందిన రైతులకు పట్టాలు ఇప్పించాను అంటూ అసత్యపు కథనాలు రావడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.పత్రిక సోదరులు నిజానిజాలు తెలుసుకొని కథనాలు రాయాలని ఆయన పత్రికా విలేకరులను కోరారు.ఆ ప్రముఖ పత్రికలో వచ్చిన కథనం సరైనది కాదని కావాలంటే నేను పట్టాలు ఇచ్చానంటూ ఆరోపిస్తున్న గ్రామానికి వెళ్లి అక్కడ నిజానిజాలు తెలుసుకోమని ఆయన పత్రిక విలేకరులను కోరారు. తాను కూడా ఆ ప్రముఖ పత్రిక పాత్రికేయులతో కలిసి తనపై ఆరోపణ వచ్చిన గ్రామానికి వస్తానని అక్కడ ఆ రైతులతో నిజానిజాలు నిగ్గు తేల్చుకోమని ఆ పత్రిక విలేకరులని కోరారు. ఈరోజు వచ్చిన కథనంపై రేపు ఆ ప్రముఖ పత్రిక నందు సవరణ ఇవ్వాలని ఆ ప్రముఖ పత్రికను కోరారు

# భర్త హత్య కేసులో భార్యకు జీవిత ఖైదు మరియు 5000 రూపాయల జరిమానా

**జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) హవెలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శమ్నపూర్ గ్రామానికి చెందిన సంగపోల్లా మలయ్య (వయస్సు 50 సంవత్సరాలు) మూడు సంవత్సరాలు దుబాయ్‌లో పనిచేసి, సంవత్సరం క్రితం తిరిగి గ్రామానికి వచ్చి వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.మలయ్య భార్య సంగపోల్లా లక్ష్మికి గ్రామానికి చెందిన జాల రాందాస్‌తో అక్రమ సంబంధం ఉండడంతో భార్యాభర్తల మధ్య తరచుగా గొడవలు జరుగుతుండేవి. ఈ విషయం పై గ్రామ పెద్దలు పలుమార్లు పంచాయతీలు నిర్వహించి వారిని హెచ్చరించినా పరిస్థితి సద్దుమణగలేదు.24.02.2020 రాత్రి సుమారు 12:00 గంటల సమయంలో భార్యాభర్తల మధ్య మళ్లీ తగవు జరిగి, మలయ్య తమ్ముడు నర్సింలు వచ్చి సర్ది చెప్పి ఇంటికి వెళ్లిపోయాడు. తరువాత రోజు 25.02.2020 ఉదయం మలయ్య మృతదేహం ఇంట్లో కనిపించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు.మలయ్య మృతి విషయంలో, నర్సింలు తన వదిన లక్ష్మి మరియు ఆమెకు అక్రమ సంబంధం ఉన్న జాల రాందాస్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయగా, హవెలి ఘనపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మెదక్ రూరల్ సీఐ శ్రీ పి. రాజశేఖర్ సమగ్ర విచారణ జరిపి, సాక్ష్యాధారాలను సేకరించి నిందితులపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ మెదక్ రూరల్ సీఐ శ్రీ జర్జ్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ టి. వెంకటేష్ తన వాదనలను వినిపించారు.లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్ , సీడీఓలు రవీందర్ గౌడ్ మరియు యండి గౌస్ విచారణలో సహకరించారు.పూర్తి సాక్ష్యాధారాలను పరిశీలించిన గౌరవ జిల్లా న్యాయమూర్తి నీలిమ నిందితురాలిని దోషిగా తేల్చి జీవిత ఖైదు మరియు రూ.5,000/- జరిమానా విధించారు.జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి న్యాయం జరిగేలా కృషి చేసిన హవెలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు ను మరియు కోర్టు సిబ్బందిని అభినందించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588